తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 205 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | సోమవారం 30 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## రైతు భరోసాకు ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందన్న భట్టి



- రైతు వేదికలను ఆధునీకీకరించేందుకు ప్రభుత్వం రైతునేస్తం చేపట్టిందని వ్యాఖ్య
- రూ. 133.5 కోట్లు విడుదల చేసినట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**శాసనసభ / హైదరాబాద్ :** రైతు భరోసా కోసం తెలంగాణ రైతాంగం ఎదురు చూస్తున్న వేళ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సంక్రాంతి తర్వాత నిధులను జమ చేస్తామని ప్రకటించారు. దీనిపై కొంత వివాదం నడిచిన నేపథ్యంలో ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి అనే అంశాలపై నలుగురు మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. సచివాలయంలో రైతు భరోసాపై మంత్రుల సబ్‌కమిటీ నేడు సమావేశమయ్యింది. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేందుకు కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం ముందుకు వెళ్తున్నాం అని పేర్కొన్నారు. సమావేశంలో భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రానున్న యాసంగి పంటకు రైతు భరోసా అందించేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై రెండు గంటల పాటు మంత్రులు పలు విషయాలపై చర్చించారు. పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా అందించిన తీరు, కేబినెట్ సబ్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన క్రమంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, అధికారులు సేకరించిన సమాచారం పైన మంత్రులు కసరత్తు చేశారు. **వ్యవసాయ కమిషన్ ఏర్పాటు :** రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 72,659 కోట్లు కేటాయించామన్నారు. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద రెండు నెలల వ్యవధిలోనే రూ. 21 వేల కోట్ల నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతుల సంక్షేమానికి కృషి చేసేందుకు వ్యవసాయ కమిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన రైతు వేదికలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. **రైతు నేస్తం :** రైతు వేదికలను ఆధునీకీకరించేందుకు ప్రభుత్వం రైతు నేస్తం అనే కార్యక్రమాన్ని చేపట్టిందని, రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేసి రైతు సమస్యలను పరిష్కరించేందుకు దోహదపడుతుందని అన్నారు. 110 రైతు వేదికల్లో నాలుగు కోట్లకు పైగా నిధులు వెచ్చించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 2024-25 లో రాష్ట్రంలో లక్ష ఎకరాల పామ్ ఆయిల్ సాగును చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

### డిసెంబర్ నెలలో 6 విమాన ప్రమాదాలు..

## 236 మంది మృతి..

- కజకిస్థాన్ లో కూలిపోయిన అజర్ బైజాన్ ఎయిర్ లైన్స్ విమానం
- తమ నగరంలో పరిస్థితుల కారణంగానే విమానం కూలిపోయిందన్న పుతిన్
- అజర్ బైజాన్ అధ్యక్షుడు అలియేవ్ కు క్షమాపణ
- నేరాన్ని అంగీకరించాల్సిందేనంటూ అలియేవ్ స్పష్టీకరణ



**శాసనసభ/ డెస్క్ :** గ్రోజ్నీ నగరంలోని పరిస్థితుల కారణంగా అజర్ బైజాన్ ఎయిర్ లైన్స్ విమానం కూలిపోవడం పట్ల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అజర్ బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియేవ్ కు క్షమాపణలు చెప్పడం తెలిసిందే. అయితే, పుతిన్ క్షమాపణల పట్ల అలియేవ్ ఏమాత్రం సంతృప్తి చెందినట్టు కనిపించడంలేదు. రష్యా గడ్డపై నుంచి జరిగిన కాల్పుల కారణంగానే తమ విమానం కూలిపోయిందని ఆయన ఇవాళ ఆరోపించారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందే అయినా, ఆ ప్రమాదానికి గల కారణాన్ని దాచేందుకు రష్యా ప్రయత్నించిందని అన్నారు. పైగా, ప్రమాద ఘటనపై తప్పుదారి పట్టించే కథనాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. చేసిన తప్పును రష్యా అంగీకరించాల్సిందేనని అలియేవ్ స్పష్టం చేశారు.

## అల్లు అర్జున్ అభిమానుల నుంచి ప్రాణహాని ఉందంటూ పోలీసులను ఆశ్రయించిన ఓయూ జేఏసీ నేతలు

- చంపేస్తామంటూ బెదిరిస్తున్నారని వెల్లడి
- పోలీసులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

4



### తండ్రీకొడుకులు ఇద్దరినీ ఇరికించేందుకే

## హరీశ్ రావు సిట్ కోరారు

- మామ, బావమరిదిపై కోపంతో హరీశ్ రావు విచారణ కోరారన్న మంత్రి
- సీఎం విచారణకు ఆదేశించారని వెల్లడి
- ఒకరో, ఇద్దరో జైలుకు వెళతారని వ్యాఖ్యలు

మిగతా »»4లో



## 'మన్ కీ బాత్'లో అక్కినేని నాగేశ్వరరావును గుర్తుచేసుకున్న మోదీ



- ప్రతి నెల చివరి ఆదివారం ప్రధాని 'మన్ కీ బాత్' కార్యక్రమం
- తాజా ఎపిసోడ్ లో సినిమా రంగం గురించి మాట్లాడిన ప్రధాని
- తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీ ప్రముఖుల పేర్ల ప్రస్తావన

**శాసనసభ/ హైదరాబాద్ :** ఈ ఏడాది చివరి 'మన్ కీ బాత్' లో ప్రధాని నరేంద్ర మోదీ దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరును ప్రస్తావించారు. తెలుగు సినిమాకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. తన సినిమాలలో భారతీయ సంప్రదాయాలు, విలువలను చూపిస్తూ టాలీవుడ్ ను మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు.

మిగతా »»4లో

## సందేహం లేదు.. రాబోయేది గులాబీ జెండా శకమే



4లో

**శాసనసభ/ హైదరాబాద్ :** రాష్ట్రంలో రాబోయేది గులాబీ జెండా శకమేనని, అందులో ఎలాంటి సందేహం లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఇవాళ నిజామాబాద్‌లో జరిగిన బహిరంగసభలో మాట్లాడిన ఆమె..రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానేనని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసాపై ప్రభుత్వం మాట్లాడటం లేదని, గురుకులాలను నడపడానికి కూడా ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు.

## కన్హా శాంతివనాన్ని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



**శాసనసభ/ హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సాఫ్ట్ స్కిల్స్ నేర్పించే దిశగా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని కన్హా గ్రామంలోని కన్హా శాంతివనాన్ని సందర్శించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా అక్కడ చిన్నారులు, విద్యార్థులకు నేర్పించే సాఫ్ట్ స్కిల్స్ కు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కళ్లకు గంతలు కట్టుకుని రంగులను గుర్తించడం, పదాలను చదవడం వంటి స్కిల్స్‌ను ప్రదర్శించిన అక్కడి విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. కన్హా శాంతి వనం నిర్వాహకులు, శ్రీ రామ్ చంద్ర మిషన్ అధ్యక్షులు, హార్ట్ ఫుల్ నెస్ గ్లోబల్ గైడ్, ఆధ్యాత్మికవేత్త గౌరవ కమలేష్ పటేల్ (దాజీ) స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికారు.

»»4లో


## రాష్ట్రంలో పోలీసుల వరుస ఆత్మహత్యలపై స్పందించిన డీజీపీ



**శాసనసభ / హైదరాబాద్ :** గురుకులాలను సక్రమంగా నిర్వహించలేక ఇప్పటికే 57 మంది పిల్లలను పొట్టనపెట్టుకున్నారని కవిత విమర్శించారు. ఇంకా ఎంత మందిని పొట్టనపెట్టుకుంటారని ప్రశ్నించారు. ఉద్యోగాల పేరిట సీఎం రేవంత్ రెడ్డి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని,

మిగతా »»4లో

## ఏడాదిలో మీ పాలనా వైఫల్యానికి ఇంతకంటే నిదర్శనమేంటి?



**శాసనసభ/ హైదరాబాద్ :** ఒకప్పుడు గురుకులాల్లో సీట్ల కోసం క్యూ కట్టేవారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రస్తుతం ఇంటి బాట పట్టేందుకు క్యూ కడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. "సీఎం రేవంత్‌రెడ్డి వద్దే విద్యాశాఖ ఉంది. విద్యార్థుల భవిష్యత్తును సీఎం ప్రశ్నార్థకం చేస్తున్నారు. విద్యార్థులు గురుకులాల్లో భోజనం తినలేక ఇంటికి వెళ్తున్నారు. చదువు సంగతి దేవుడెరుగు..

మిగతా »»4లో

# ఓఆర్ఆర్ లీజు అంశంపై విచారణ జరుగుతోంది: మంత్రి కోమటిరెడ్డి



**శాసనసభ / హైదరాబాద్ :** ఓఆర్ఆర్ లీజు అంశంపై విచారణ జరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మాజీ మంత్రి హరీశ్‌రావు తన మామ, బామ్మర్దిని ఇరికించేందుకే ఓఆర్ఆర్ టోల్ లీజ్‌పై సిట్ వేయాలని అడిగారని మంత్రి అన్నారు.హరీశ్‌రావు అసెంబ్లీలో కోరడంతోనే సీఎం రేవంత్‌రెడ్డి సిట్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫార్ములా–ఈ కారు రేసింగ్ వ్యవహారంలో దొంగలు దొరికారన్నారు. " ఓఆర్ఆర్ టోల్‌లీజ్‌లో అవకతవకలు కూడా బయటపడతాయి.ఆర్ఆర్ఆర్ కోసం ఢిల్లీలో ఉండి ఎంతో కృషి చేశాను. 2017లో ఆగిపోయిన ప్రాజెక్టుకు మా కృషి వల్ల ముందడుగు పడింది. ఆర్ఆర్ఆర్ మంజూరు చేసిన ప్రధానికి కృతజ్ఞతలు. దీనికి సహకరించిన కేంద్రమంత్రి గడ్కరీకి ధన్యవాదాలు" అని కోమటిరెడ్డి తెలిపారు.

# మనం అదృష్టవంతులం కాదు.. శత్రువులతో అప్రమత్తంగా ఉండాల్సిందే: రాజ్‌నాథ్ సింగ్



**శాసనసభ / హైదరాబాద్ / భోపాల్:** భారత భద్రతా వ్యవస్థపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భద్రత విషయంలో మనం అంత అదృష్టవంతులం కాదని అన్నారు.బాహ్యంగా, అంతర్గతంగా శత్రువుల కదలికలపై దృష్టి పెట్టాలని సైన్యానికి సూచించారు. మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్ జిల్లాలోని మావ్ కంటోన్మెంట్ వద్ద ఆర్మీ సిబ్బందిని ఉద్దేశించిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."దేశ భద్రతను పరిగణనలోకి తీసుకుంటే మనం అంత అదృష్టవంతులం కాదు. ఎందుకంటే.. ఉత్తర, పశ్చిమ సరిహద్దు ప్రాంతాల్లో నిత్యం సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తోంది. అంతేకాకుండా.. అంతర్గతంగానూ భద్రతా పరమైన ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాం. ఈ పరిస్థితి పట్ల ఆందోళన లేకుండా నిశ్శబ్దంగా కూర్చోలేం. శత్రువులు కార్యకలాపాలపై మరింత నిఘా అవసరం. వారి కదలికలను గమనిస్తూనే ఉండాలి. అప్పుడే వారి కుట్రను భగ్నం చేయగలం" అని రాజ్‌నాథ్ సింగ్ ఆర్మీ సిబ్బందికి సూచించారు.భారత్ అభివృద్ధి ప్రయాణంలో సైన్యం పాత్ర కీలకమని అన్నారు. "రక్షణమంత్రిగా నేను మీకు ఒక విషయం చెప్పాలనుకుంటున్నా. నేను ఇక్కడికి వచ్చినప్పుడల్లా మీరు తీసుకుంటున్న కఠినమైన శిక్షణతో పాటు మీ అంకితభావాన్ని చూశాను. దేశం పట్ల బాధ్యతాయుతమైన మీ తీరు.. మాలో స్ఫూర్తి నింపుతోంది " అని అన్నారు.

# మోడీకి నాగార్జున థ్యాంక్స్, ఎందుకంటే?



**శాసనసభ /హైదరాబాద్ :** టాలీవుడ్ దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు కురిపించారు. భారతీయ సినిమాకు నాగేశ్వరరావు చేసిన కృషిని కొనియాడారు. తాజాగా జరిగిన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ అక్కినేని నాగేశ్వరరావుపై చేసిన వ్యాఖ్యలకు సోషల్ మీడియా వేదికగా స్పందించిన టాలీవుడ్ హీరో నాగార్జున ధన్యవాదాలు తెలిపారు.'ఐకానిక్ లెజెండ్స్‌తో పాటు మా తండ్రి అక్కినేని నాగేశ్వరరావును ఆయన శతజయవంతి సందర్భంగా మీరు (ప్రధాని నరేంద్ర మోడీ) గౌరవించడం ఆనందకరం. ఏఎన్నార్ దూరదృష్టి, భారత సినిమాకు ఆయన చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తి' అని నాగార్జున పేర్కొన్నారు. కాగా, ఏఎన్నార్ తన ఏడు దశాబ్దాల కెరీర్‌లో తెలుగు సినిమా వృద్ధి, విజయంలో కీలక పాత్ర పోషించిన అనేక బ్లాక్ బ్లస్టర్లను అందించారు. అన్నపూర్ణ స్టూడియోను నిర్మించడం ద్వారా తెలుగు ఫిలిం ఇండస్ట్రీని హైదరాబాద్‌కు తీసుకురావడంలో నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు.ఏఎన్నార్ తోపాటు బాలీవుడు దర్శకుడు తపన్ సిన్హా, రాజ్‌కపూర్‌ల ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ ప్రధాని మోడీ కొనియాడారు. అక్కినేని నాగేశ్వరరావు.. తెలుగు సినిమాని మరోస్థాయికి తీసుకెళ్లారని తెలిపారు. ఆయన సినిమాల్లో భారతీయ సంప్రదాయాలు, విలువలను చాలా చక్కగా చూపించేవారని ప్రశంసించారు. మరోవైపు, తపన్ సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయన్నారు. రాజ్ కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారని ప్రధాని మోడీ పేర్కొన్నారు.భారతీయ సినిమా రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని అన్నారు. తొలిసారిగా వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమావేశాలను వచ్చే ఏడాది మనదేశంలో నిర్వహించబోతున్నామని.. ఈ సమావేశాల్లో మీడియా, వినోద పరిశ్రమ చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని తెలిపారు ప్రధాని మోడీ.

# విద్యార్థులపై లాఠీఛార్జి, జలఫిరంగుల ప్రయోగం.. పట్నాలో ఉద్రిక్తత!



**శాసనసభ / పట్నా:** బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకల వ్యవహారం మరోసారి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది.ఆదివారం వేలాది మంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద ఆందోళనలకు దిగారు. ఈ క్రమంలో సీఎం నివాసం వైపు ర్యాలీగా బయల్దేరేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఈ క్రమంలో ఆందోళనకారుల్ని చెదరగొట్టేందుకు పోలీసులు జలఫిరంగులు ప్రయోగించి.. లాఠీఛార్జి చేశారు.డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో గత 10 రోజులకు పైగా నిరుద్యోగులు ఆందోళన కొనసాగిస్తున్నారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. పరీక్షను రద్దు చేసే ప్రసక్తే లేదని అధికారులు తేల్చి చెప్పారు. ఈ అంశంపై శుక్రవారం బీపీఎస్సీ పరీక్షల కంట్రోలర్ రాజేశ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. బీపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్షను ఎట్టిపరిస్థితుల్లో రద్దు చేసేది లేదన్నారు. ఏప్రిల్‌లో జరగనున్న పరీక్షలపై అభ్యర్థులు దృష్టిపెట్టాలని సూచించారు. ఈ పరీక్షలను పారదర్శకంగానే నిర్వహించామని.. విద్యార్థుల వాదనలకు ఎలాంటి ఆధారాల్లేవన్నారు. ఈ క్రమంలో విద్యార్థులు తమ ఆందోళనల్ని ఉద్ధృతం చేయాలని నిర్ణయించారు.విద్యార్థుల నిరసనకు జన్ సురాజ్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ పూర్తి మద్దతును ప్రకటించారు. ఐదుగురు సభ్యులతో కూడిన విద్యార్థి ప్రతినిధి బృందం తమ డిమాండ్లను చెప్పేందుకు సీఎస్‌ను కలుస్తుందని తెలిపారు. ప్రభుత్వం కచ్చితమైన నిర్ణయానికి రాకపోతే.. విద్యార్థులు మళ్లీ తమ నిరసనలు కొనసాగిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. మళ్లీ పరీక్ష నిర్వహించాలన్నదే తమ ఏకైక డిమాండ్ అన్నారు. ఈ అంశంపై దృష్టి మళ్లించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని.. తమకు ఈ విషయంలో రాజకీయాలతో పనిలేదని.. పరీక్ష నిర్వహిస్తే చాలని పేర్కొంటున్నారు. అధికారులు తమ పట్ల ఇలా వ్యవహరిస్తారని ఎప్పుడూ అనుకోలేదని పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరసనలపై ఎస్పీ సహ్రావత్ మాట్లాడుతూ.. 'నిరసన తెలుపుతున్న విద్యార్థుల్ని ఈ ప్రదేశాన్ని ఖాళీ చేయాలని కోరాం. కానీ, వాళ్లు వినడంలేదు. వారి డిమాండ్లు వినేందుకు సిద్ధంగానే ఉన్నాం. కానీ, వాళ్లు మమ్మల్ని నెట్టారు. ఆ తర్వాతే మేం జలఫిరంగులు ప్రయోగించాల్సి వచ్చింది" అని తెలిపారు.

# 300 కి.మీ.. మూడు రాష్ట్రాలు.. ఎట్టకేలకు చిక్కిన ఆడ పులి!



**శాసనసభ / హైదరాబాద్ :** ఓ టైగర్ రిజర్వ్ నుంచి తప్పించుకున్న ఆడ పులి.. అటవీశాఖ అధికారులను ముప్పుతిప్పలు పెట్టింది. 21 రోజుల్లో మూడు రాష్ట్రాల్లో 300 కిలోమీటర్ల మేర ప్రయాణించి.. ఎట్టకేలకు పశ్చిమ బెంగాల్‌లో చిక్కింది. అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని తడోబా– అంధారి టైగర్ రిజర్వ్ నుంచి మూడేళ్ల వయసున్న ఓ ఆడ పులిని ఇటీవల ఒడిశాలోని సిమ్లీపాల్ టైగర్ రిజర్వ్‌కు తరలించారు. అయితే, డిసెంబరు 8న ఆ పులి సిమ్లీపాల్ టైగర్ రిజర్వ్ నుంచి తప్పించుకుని.. పొరుగు రాష్ట్రమైన ఝార్ఖండ్‌లోకి ప్రవేశించింది.విద్యార్థులపై లాఠీఛార్జి, జలఫిరంగుల ప్రయోగం.. పట్నాలో ఉద్రిక్తత ఒక వారం పాటు ఝార్ఖండ్‌లో సంచరించి.. అనంతరం పశ్చిమ బెంగాల్‌లోనిఝార్‌గ్రామ్‌లోకి అడుగుపెట్టింది. ఆ పులిని పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు చేసిన ప్రయత్నాలు ఎట్టకేలకు ఆదివారం ఫలించాయి. బంకురా జిల్లాలోని గోసైందిహి ప్రాంతంలో మత్తు మందు ఇచ్చి దాన్ని బంధించారు. పులిని పట్టుకోవడంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హర్షం వ్యక్తం చేశారు. టీం వర్క్, వన్యప్రాణుల సంరక్షణ పట్ల అంకితభావానికి ఈ ఘటన ఉదాహరణ అంటూ ట్వీట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగమైన సిబ్బందికి అభినందనలు తెలిపారు.ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక నగరమైన హరిద్వార్‌లో ఓ చిరుత కలకలం రేపింది. స్థానికంగా ఓ ఆశ్రమంలోకి చొరబడటంతో అక్కడున్నవారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐదారేళ్ల వయసున్న ఓ చిరుత ఆదివారం హరిద్వార్‌లోని మానవ్‌కల్యాణ్ ఆశ్రమంలోకి చొరబడింది. ఈ క్రమంలోనే అక్కడున్న బాత్రూమ్‌లో చిక్కుకుపోయింది. ఈమేరకు సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఏడు గంటలపాటు శ్రమించి.. ఎట్టకేలకు దాన్ని బంధించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# ట్రంప్ రిటర్న్స్.. మోదీ మూడోసారి.. ప్రపంచ రాజకీయ గతిని మార్చిన ఏడాది!



**శాసనసభ /హైదరాబాద్ :** భారత్ సహా అనేక దేశాల్లో ఆసక్తికర రాజకీయాలకు ఈ ఏడాది వేదికైంది. ప్రపంచ జనాభాలో దాదాపు సగం (370 కోట్లమంది) జనాభా కలిగి ఉన్న సుమారు 72 దేశాలు ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నాయి.దక్షిణాఫ్రికా మొదలు భారత్, అమెరికా వంటి దేశాల్లో ప్రజాస్వామ్య పండగ వాతావరణం కనిపించింది. ఉక్రెయిన్ యుద్ధం పశ్చిమాసియాలో సంక్షోభాలు కొనసాగుతున్న సమయ ంలోనే ఈ ఎన్నికలు జరగ్గా.. గెలుపోట ములతో ఆయా దేశాల్లో రాజకీయంగా కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.సుదీర్ఘ కాలంగా అధికారంలో ఉన్న అనేక మంది దేశాధినేతలకు 2024 ఏడాది ఓ సవాళ్ల సంవత్సరంగా మిగిలింది. అగ్రరాజ్యం అమెరికా మొదలు, బ్రిటన్, మెక్సికో తదితర దేశాల్లో నాయకత్వ మార్పిడికి ఓటర్లు జై కొట్టారు. మన దేశంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అధికార భాజపా.. మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.అమెరికా ఓటర్లు.. బైడెన్ పాలనకు బై బై చెప్పారు. డెమోక్రాట్లకు విరామం ఇస్తూ రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ పాలనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇలా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని అమెరికన్లు ఎన్నుకోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. రష్యా ఎన్నికల్లో విజయం సాధించిన వ్లాదిమిర్ పుతిన్ ఐదోసారి అధికారాన్ని చేపట్టారు. ఎన్నికల ప్రక్రియపై అనేక ప్రశ్నలు వచ్చినప్పటికీ.. దాదాపు 80శాతం ఓటర్ల మద్దతుతో గెలిచినట్లు ప్రకటించారు.అయోధ్య సంబరం.. ఎన్నికల పండగ.. చైనాతో గస్తీదోస్తీ: కొత్త సంవత్సరం వేళ పాత స్మృతులు బ్రిటన్ రాజకీయాల్లోనూ కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. జులైలో జరిగిన ఎన్నికల్లో బ్రిటన్ ఓటర్లు కీలక తీర్పు వెలువరించారు. 14 ఏళ్ల కన్జర్వేటివ్ పార్టీ పాలనకు తెరదించుతూ.. లేబర్ పార్టీకి అధికారం కట్టబెట్టడంతో కీర్ స్టార్మర్ పాలనాపగ్గాలు చేపట్టారు. మెక్సికోలో జరిగిన ఎన్నికల్లో క్లాడియా షీన్‌బామ్ విజయం సాధించారు. దీంతో ఆ దేశ తొలి మహిళా అధ్యక్షురాలిగా నిలిచారు. ఫ్రాన్స్‌లో ఈ ఏడాది జూన్‌లో మొదటిదశ, జులైలో రెండో దశలో ఎన్నికలు జరగ్గా.. అధ్యక్షుడు మెక్రాన్ కూటమికి చుక్కెదురయ్యింది. ప్రధాని మంత్రి మైఖేల్ బార్నియర్‌పై విశ్వాస తీర్మానం నెగ్గడంతో నూతన పీఎంగా ఫ్రాంకోయిస్ బెర్నియర్‌ను మెక్రాన్ నియమించారు. జపాన్‌ను సుదీర్ఘ కాలంగా పాలించిన లిబరల్ డెమోక్రటిక్ పార్టీ ఓటమి చవిచూసింది. దక్షిణాఫ్రికాలో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది.భారత్ పొరుగుదేశాలు రాజకీయంగా కీలక పరిణామాలు ఎదుర్కొన్నాయి. పాకిస్థాన్‌లో ఈ ఏడాది ఫిబ్రవరి జరిగిన ఎన్నికల్లో పీఎంఎల్ఎన్, పీపీపీతోపాటు మరికొన్ని పార్టీలు కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పీటీఐపై నిషేధం విధించినప్పటికీ.. సాధించి నేషనల్ అసెంబ్లీలో అడుగుపెట్టారు.

# వారిని కాపాడబోయి ఎస్సై సాయి కుమార్ మృతి..!



**శాసనసభ / హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ఎస్సై, కానిస్టేబుల్, యువకుడి ఆత్మహత్యకు సంబంధించి పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఎస్సై సాయి కుమార్ ఆత్మహత్య చేసుకోలేదని తెలుస్తోంది.కానిస్టేబుల్ శృతి, యువకుడు నిఖిల్ కాపాడడానికే సాయి కుమార్ చెరువులోకి దూకినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. శనివారం ఘటనా స్థలానికి చేరుకున్న దర్యాప్తు బృందం నీటిలో దిగి నీటి శాంపిళ్లను సేకరించింది. మరోవైపు అడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువు వచ్చే మార్గంలో సీసీ ఫుటేజీని పోలీసులు సేకరించారు.వాటిని విశ్లేషిస్తున్నారు. ఎస్ఐ వాహనానికి సంబంధించి సైడ్ డోర్ గ్లాసులకు బ్లాక్ పేపర్ ఉండటం వల్ల అందులో ఎవరెవరు ఉన్నారన్నది సీసీ ఫుటేజ్ లో సరిగా కనిపించడం లేదని సమాచారం. సాయి కుమార్ బుధవారం భిక్కనూరు పోలీస్ స్టేషన్ నుంచి ఉదయం 11:30 గంటలకు తన సొంత కారులో బయటకు వచ్చారు. కానిస్టేబుల్ శృతిని, బీబీపేట సొసైటీలో పనిచేసే ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ ను పొందుర్తి శివారులో కారు ఎక్కించుకున్నట్లు తెలిసింది.వారులో కారులో కొద్దిసేపు మాట్లాడుకున్నారని.. ఆ తర్వాత గాంధారి ఎక్స్ రోడ్ వద్ద దించడానికి సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి సమీపంలో ఉన్న చెరువు నుంచి వెళ్లాలని సాయి కుమార్ భావించాడు. ఈ క్రమంలోనే చెరువు వద్ద రాగానే.. శృతి ఆవేశంగా వెళ్లి చెరువులో దూకినట్లు భావిస్తున్నారు. ఆ తర్వాత నిఖిల్ కూడా చెరువులోకి దూకగా.. వారిని కాపాడేందుకు ఎస్సై సాయి కుమార్ సైతం చెరువులో దూకినట్లు తెలుస్తోంది.

# హైదరాబాదీలకు శుభవార్త.. అందుబాటులోకి రానున్న రెండు ఫ్లైఓవర్..!




**శాసనసభ / హైదరాబాద్ :** హైదరాబాద్ వాసులకు శుభవార్త.. ఎట్టకేలకు ఎట్టకేలకు 1.5 కిలోమీటర్ల పొడవైన అంబర్‌పేట్ ఫ్లైఓవర్ సిటీ వాసులకు అందుబాటులోకి రానుంది. ఫ్లైఓవర్‌ను త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.ఫ్లై ఓవర్ కు సంబంధించి చిన్నచిన్న పనులు మిగిలి ఉన్నాయి. వాటిని పూర్తి ఫ్లై ఓవర్ ను ప్రారంభించనున్నారు. నాలుగు లేన్ల ఫ్లైఓవర్ వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని భావిస్తున్నారు. వరంగల్ హైవే నుంచి నగరంలోకి వచ్చే ప్రయాణికులకు ప్రయాణ సమయం తగ్గే అవకాశం ఉంది.ఫ్లైఓవర్ కోసం రూ.450 కోట్లు ఖర్చు చేశారు. ఈ ఫ్లై ఓవర్ గోల్నాక దగ్గర ప్రారంభమై క్వార్టర్స్ సమీపంలోని పూర్ణోదయ కాలనీలో ముగుస్తుంది.హైదరాబాద్ అంబర్‌పేట్ ఫ్లైఓవర్ 2018లో నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. కానీ 2021లో పనులు ప్రారంభమయ్యాయి. 2023లోగా పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ గుత్తేదారులు నిర్లక్ష్యం వ్యవహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులు పూర్తి చేయాలని ఆదేశించింది. లేకుంటే కాంట్రాక్ట్ రద్దు చేస్తామని హెచ్చరించడంతో పనులు త్వరగా ముగిశాయి.అంబర్ పేట ఫ్లై ఓవర్ తో పాటు ఆరామ్‌ఘర్ నుంచి జూ పార్క్ ఫ్లైఓవర్ ను త్వరలో అందుబాటులోకి రానుంది. ఇప్పటికే ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తి అయింది. మొదటగా డిసెంబర్ 3న దీన్ని ప్రారంభించాలనుకున్నారు. కానీ అనివార్య కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. త్వరలోనే దీన్ని కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఫ్లైఓవర్ పొడువు 4.04 కిలోమీటర్లుగా ఉంది. పీవీఆర్ ఎక్స్ ప్రెస్ వే తర్వాత హైదరాబాద్‌లో రెండవ పొడవైన ఫ్లైఓవర్‌గా నిలిచింది.ఆరు–లేన్లుగా దీన్ని నిర్మించారు. ఇది ఆరామ్‌ఘర్‌ను నెహ్రూ జూలాజికల్ పార్క్‌తో కలుపుతుంది. ఈ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తగ్గనుంది.ఆరామ్‌ఘర్ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే ఆరామ్ఘర్, శాస్త్రిపురం, కాలాపత్తర్, దారుల్ ఉలూమ్, శివరాంపల్లి, హసన్నగర్ వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు తగ్గుతోన్నాయి.

# కేసీఆర్, కేటీఆర్‌ను ఇరికించింది హరీశ్ రావే: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**శాసనసభ / హైదరాబాద్:** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లీజు అంశంపై విచారణ జరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మాజీ మంత్రి హరీశ్ రావు తన మామ కేసీఆర్, బామ్మర్ది కేటీఆర్‌ను ఇరికించేందుకే ఓఆర్ఆర్ టోల్ లీజ్‌పై సిట్ వేయాలని అడిగారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.హరీశ్ రావు అసెంబ్లీలో కోరడంతోనే సీఎం రేవంత్ రెడ్డి సిట్ ఏర్పాటు చేశారన్నారు.ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో దొంగలు దొరికారని మంత్రి చెప్పారు. ఓఆర్ఆర్ టోల్ లీజ్‌లో అవకతవకలు కూడా బయటపడతాయన్నారు. ఇప్పటికే ఈ ఫార్ములా రేసు కేసులో ఒకరో ఇద్దరో జైలుకి పోతారని, ఓఆర్ఆర్ ఎపిసోడ్‌లో కూడా జైలుకి వెళతారన్నారు. ఆర్ఆర్ఆర్‌కి ఆరేళ్లు ఆలస్యమైందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఇప్పుడు టెండర్ల ప్రక్రియ కూడా ప్రారంభమైందన్నారు. మార్చిలో ఆర్ఆర్ఆర్ పనులు ప్రారంభమవుతాయన్నారు. ఆర్ఆర్ఆర్ కోసం ఢిల్లీలో ఉండి ఎంతో కృషి చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 2017లో ఆగిపోయిన ప్రాజెక్టుకు తమ కృషి వల్ల ముందడుగు పడిందన్నారు. ఆర్ఆర్ఆర్ మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, దీనికి సహకరించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.టెండర్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆర్ఆర్ఆర్ పనులకు కీలక ముందడుగు పడినట్లయిందన్నారు. ఈ నేపథ్యంలో ఇందుకు కృషి చేసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సీఎం రేవంత్ అభినందించారు. ప్రత్యేకంగా ఫోన్ చేసి మాట్లాడారు. అందుకు కోమటిరెడ్డి బదులిస్తూ.. మీ చొరవ, కృషి, సహకారం, సలహాలతోనే ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పట్టాలెక్కిందని రేవంత్ రెడ్డిని ప్రశంసించారు.

## డ్రగ్స్ క్రయవిక్రయాలకు భయపడాల్సిందే!



శాసనసభ / హైదరాబాద్ : "తెలంగాణలో డ్రగ్స్ అమ్మాలన్నా.. కొనాలన్నా భయపడేలా.. పట్టుబడితే శిక్ష తప్పదనేలా చర్యలు తీసుకుంటున్నాం. డ్రగ్స్ రహితంగా.. మత్తుమందు దొరకని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నాం" అని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది మొత్తం 1,942 డ్రగ్స్ కేసుల్లో 4,682 మందిని అరెస్టు చేశామని, రూ.142.95 కోట్ల విలువైన మత్తుపదార్థాలను సీజ్ చేశామని గుర్తుచేశారు. ఈ కేసుల్లో నిందితులకు చెందిన రూ.55.8 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆదివారం ఆయన రాష్ట్ర వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. మావోయిస్టుల కట్టడికి, సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. "సైబర్ నేరాల్లో డబ్బు పోగొట్టుకున్న వారికి రూ.180 కోట్ల మేర తిరిగి ఇప్పించాం. ఈ ఏడాది సైబర్ నేరాలకు సంబంధించి 25,184 ఫిర్యాదులు వచ్చాయి. గత ఏడాది(17,571 ఫిర్యాదులు)తో పోలిస్తే.. సైబర్ నేరాల్లో 25.18% పెరుగుదల ఉంది. సైబర్ నేరాల్లో రికవరికీ సంబంధించి దేశంలోనే తెలంగాణ టాప్‌లో ఉంది" అని వ్యాఖ్యానించారు. మొత్తమ్మీద ఈ ఏడాది నేరాల్లో 9.87% పెరుగుదల ఉందన్నారు. "గత ఏడాది మొత్తం 2,13,121 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది వాటి సంఖ్య 2,34,158గా ఉంది. వీటిల్లో 1,55,639 కేసులను నవంబరు నెలాఖరులోగా పరిష్కరించాం. ప్రాసిక్యూషన్, పోలీసు శాఖ కలిసి పనిచేయడం వల్ల చాలా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేయడం సాధ్యమైంది. వీటిల్లో మూడు మరణ శిక్షలు, 215 జీవిత ఖైదు శిక్షలున్నాయి. శిక్షలు పడ్డ వారిలో 35 మంది రౌడీషీటర్లున్నారు" అని వివరించారు.మహిళలపై నేరాలు స్వల్పంగా పెరిగాయని డీజీపీ చెప్పారు. గత ఏడాది 19,013 కేసులు నమోదవ్వగా.. ఈ ఏడాది వాటి సంఖ్య 19,922కు పెరిగిందన్నారు. రాష్ట్రంలో మిస్సింగ్ కేసుల్లో 1% మేర తగ్గుదల నమోదైందని వివరించారు. "రాష్ట్రంలో పనిచేస్తున్న 27 భరోసా కేంద్రాలు గృహహింస, వరకట్న వేధింపులు, అత్యాచారం కేసుల్లో బాధితులకు అండగా ఉంటున్నాయి. ఈ ఏడాది షీటీమ్స్‌కు 10,862 ఫిర్యాదులు రాగా.. వాటిపై 830 కేసులు నమోదు చేశాం. మిగతా వాటిల్లో 3,329 పెటీ కేసులు. ఇతర కేసులను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించాం. భరోసా కేంద్రాలకు 2,964 ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 1,974 పోక్సో కేసులు కాగా.. 574 అత్యాచారాలు, 436 ఇతర వేధింపులకు సంబంధించిన కేసులున్నాయి" అని వెల్లడించారు. రేప్, పోక్సో కేసులకు సంబం2ధించి బాధితులకు ప్రభుత్వం రూ.5.42కోట్ల మేర నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని జితేందర్ తెలిపారు. "గత ఏడాది 23,491 రోడ్డు ప్రమాద కేసులు నమోదవ్వగా.. ఈ వాటి సంఖ్య 20,702కు తగ్గాయి. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు కూడా 1.49% మేర తగ్గాయి. గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 6,640మంది మరణించగా, ఈ ఏడాది 6,541మంది మరణాలు నమోదయ్యాయి. అత్యంత ఘోరమైన ప్రమాదాలు 2,336 నుంచి 1,018కి తగ్గాయి" అని వివరించారు. రోడ్డు ప్రమాదాల బ్లాక్‌స్పాట్లను ఎప్పటికప్పుడు గుర్తించి, ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి, తగు చర్యలు తీసుకోవడం ప్రమాదాల్లో తగ్గుదల సాధ్యమైందన్నారు. డీజీపీ వెల్లడించిన మరిన్ని ముఖ్యాంశాలు..ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటర్‌పోల్ సాయం తీసుకుంటున్నట్లు డీజీపీ పేర్కొన్నారు. విదేశాల్లో తలదాచుకుంటున్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్‌లను రప్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.సంధ్య థియేటర్ ఘటనపై విచారణ కొనసాగుతోందని, కోర్టు పరిధిలోని అంశం కావడంతో దీనిపై మాట్లాడలేనని స్పష్టంచేశారు. బౌన్సర్లపై వచ్చిన ప్రతి ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని, తేడా వస్తే వదిలేది లేదన్నారు.

మొట్ట మొదటి డిజిటల్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు.కొత్తగా ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎస‌బీ), తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో(టీ–న్యాబ్)ను మరింత పటిష్ఠం చేస్తున్నాం.

ప్రొవిజన్ మరియు లాజిస్టిక్ విభాగం ద్వారా పాత వాహనాలు, తుక్కు సామగ్రి అమ్మకం ద్వారా రూ.9.49 కోట్లను ప్రభుత్వానికి డిపాజిట్ చేశామన్నారు.

ఎప్పటికప్పుడు పోలీసు శాఖలో రిక్రూట్‌మెంట్లు జరుపుతున్నామని.. ఈ ఏడాది 13 వేల మంది కొత్త కానిస్టేబుళ్లు నియమితులయ్యారని డీజీపీ వివరించారు. వీరిలో 30% మహిళలేనని తెలిపారు.డయల్ 100, 112 సమర్థంగా పనిచేస్తున్నాయని, ఫిర్యాదు వచ్చిన 10 నిమిషాల్లో పోలీసులు సంఘటనాస్థలికి వెళ్తున్నారని వివరించారు.డిజిటల్ యుగంలో చిన్నారులు సైతం స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లను వాడుతున్నారు.ట్రాఫిక్ చలాన్ల ద్వారా రూ. 100 కోట్లు లేదా రూ.200 కోట్లను ప్రభుత్వానికి ఇవ్వడం తమ లక్ష్యం కాదని డీజీపీ స్పష్టం చేశారు. రహదారి భద్రత, ప్రయాణికుల ప్రాణాలను కాపాడడం తమ విధి అని వివరించారు. 2014కు ముందు 4% మంది వాహనదారులే హెల్మెట్ ధరించేవారని, రోజూ 3,500 కొత్త వాహనాలు రోడ్డెక్కుతున్నాయని, వీటిల్లో ఒక్క హైదరాబాద్‌లోనే 2 వేలకు పైగా ఉంటాయన్నారు.

## నల్లగొండ నుంచే పునర్నిర్మాణం : కూనంనేని
## నేడు నల్లగొండలో పార్టీ రాష్ట్ర బహిరంగ సభ



శాసనసభ / హైదరాబాద్: "పోరాటాల గడ్డ నల్లగొండ నుంచే కమ్యూనిస్టు పార్టీ పునర్నిర్మాణం ప్రారంభిస్తాం.సోమవారం జరిగే పార్టీ రాష్ట్ర బహిరంగసభలో సమాజంలోని వివిధ వర్గాలు, సమస్యలపై పోరాటాల కోసం క్యాలెండర్ ప్రకటిస్తాం" అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. సీపీఐ శతవసంతాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం నల్లగొండలో నిర్వహించే పార్టీ బహిరంగసభ ఏర్పాట్ల పరిశీలనకు ఆదివారం వచ్చిన ఆయన.. పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు.పార్టీకి మొదటి నుంచి బలమైన నేపథ్యం కలిగిన నల్లగొండ జిల్లాలో మొదటి రాష్ట్ర బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

## గోదావరి-పెన్నా అనుసంధానానికి గ్రీన్‌సిగ్నల్

శాసనసభ/అమరావతి, : దుర్భిక్ష జిల్లాలకు జలదానం చేసేందుకు ఉద్దేశించిన గోదావరి – పెన్నా నదుల అనుసంధానానికి ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. క్షామం నుంచి రాష్ట్రాన్ని శాశ్వతంగా బయటపడేసే కీలక ప్రాజెక్టుకు కేంద్రం నుంచీ సానుకూల స్పందన లభించింది. ఈ మేరకు తన ఢిల్లీ పర్యటనలో సీఎం గట్టి ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలోనే జల సంధానానికి సై అంటూ కూటమి ప్రభుత్వం తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతోంది. ఆదివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో గోదావరి–పెన్నా అనుసంధాన పథకంపై చంద్రబాబు సమీక్షించారు. ఉన్నతాధికారులంతా పాల్గొన్న ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ప్రాజెక్టును మూడు నెలల్లో ప్రారంభించి మూడేళ్లలో యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని చంద్రబాబు నిర్దేశించారు. తొలిదశలో గోదావరి–బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు రోజుకు రెండు టీఎంసీల చొప్పున పంపే ప్రతిపాదనకు ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు.గోదావరి– పెన్నా అనుసంధాన ప్రక్రియలో భాగంగా తొలిదశలో పోలవరం కుడి ప్రధాన కాలువ నుంచి బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కు రోజుకు రెండు టీఎంసీలను ఎత్తిపోసేలా కార్యాచరణను సిద్ధం చేయాలని జల వనరులు, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు సాయిప్రసాద్, పీయూష్‌లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. విశ్వసనీయ సమాచారం మేరకు...సమగ్ర ప్రాజెక్టు నివేదికను తయారు చేసి .. టెండర్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని సూచించారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో గోదావరి – పెన్నా నదుల అనుసంధానంపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలను ముఖ్యమంత్రి వివరించారు. ఈ పథకానికి కేంద్రం నుంచి ఆర్థిక సాయాన్ని కోరినట్లుగా వెల్లడించారు. ఇందుకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

గోదావరి–పెన్నా అనుసంధానానికి కేంద్రం ఆర్థికంగా సహకారాన్ని అందించేందుకు సూత్రప్రాయంగా అంగీకరించింది. ఆర్థిక సహకారంపై పలు ఆలోచనలు చేస్తున్న కేంద్రం... ఏషియా డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి రూ.50,000 కోట్లు తీసుకుని .. అందులో రూ.40,000 కోట్లను గోదావరి – పెన్నా అనుసంధానం పథకానికి ఇచ్చే ప్రతిపాదనను కేంద్ర ఆర్థిక శాఖ పరిశీలిస్తోంది. కాగా.. ఉన్నతస్థాయి సమావేశంలో .. నిధుల సమీకరణపై ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూశ్ కొన్ని సూచనలు చేశారు.



వాటిన్నింటినీ పరిగణనలోనికి తీసుకుందామని, త్వరలోనే స్పష్టతకు వద్దామని అధికారులకు సీఎం చంద్రబాబు తెలిపారు.

దుర్భిక్ష జిల్లాలకు మహర్దశ

కృష్ణానదీ జలాలు రాష్ట్ర అవసరాలను పూర్తిగా తీర్చే పరిస్థితి లేదు. దీంతో గోదావరి జలాలను రాష్ట్రమంతటికీ తరలించడమే అత్యున్నతమైన ఆలోచనగా ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. గోదావరి జలాలను తరలించడం ద్వారా కరువును శాశ్వతంగా నివారించవచ్చునని భావిస్తున్నారు. రాష్ట్రంలో దుర్భిక్షం అనేదేలేకుండా పోతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ పథకం సాకారమైతే దుర్భిక్ష జిల్లాలకు మహర్దశ పట్టినట్టేనని వ్యాఖ్యానిస్తున్నారు.గోదావరి నుంచి కృష్ణానదికి ముందుగా జలాలను తరలిస్తారు. కృష్ణానదినుంచి బొల్లాపల్లి రిజర్వాయరుకు, అక్కడినుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు ఎత్తిపోస్తారు. అయితే, దూరాన్ని తగ్గించేలా కార్యాచరణను రూపొందిస్తున్నారు. తరలించిన నదీజలాలను నిల్వ చేసేలా రిజర్వాయర్లు నిర్మించడంపై దృష్టి సారించారు. మార్గమధ్యంలో ఎక్కడక్కడ రిజర్వాయర్లు అవసరమనేది కార్యాచరణను సిద్ధం చేయాలని జల వనరులశాఖను చంద్రబాబు ఆదేశించారు. రోజుకు 38,845 క్యూసెక్కుల చొప్పున 54 రోజుల్లో 215.5 టీఎంసీలను గోదావరి నుంచి తరలించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందుకోసం ప్రస్తుత పోలవరం కుడి ప్రధాన కాలువను 25,000 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచుతారు. తాడిపూడి కెనాల్‌ను 1,500 నుంచి 5,000 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచుతారు. ఈ సమీక్షా సమావేశంలో జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పీయూశ్, జలవనరులశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు, పోలవరం ప్రాజెక్టు సీఈ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనుసంధానం పథకంపై అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

## కవిత తెగ హడావుడి చేస్తున్నారు..
## మీ నాయకత్వం వారికి అవసరమా

శాసనసభ / హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెగ హడావిడి చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీలతో అసలు కవితకు ఏం సంబంధమని ప్రశ్నించారు. బీసీలపైన మొసలి కన్నీరు, కపట ప్రేమ కవిత చూపిస్తోందని మండిపడ్డారు. బీసీల గురించి ఆమె పోరాడాల్సిన అవసరం ఏముందని అడిగారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి బీసీలకు ఉందని.. బీసీ నాయకత్వంలో సమస్యలను పరిష్కరించుకుంటామని అన్నారు. "కల్వకుంట్ల కవిత నాయకత్వంలో బీసీల సమస్యలను పరిష్కరించుకొనే కర్మ మాకు పట్టలేదు" అంటూ వ్యాఖ్యలు చేశారు. కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి ఏనాడైనా కవిత మాట్లాడారా? అని నిలదీశారు. దేశానికి కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ధ్యేయంగా కులగణన జరిగిందన్నారు. రాహుల్ గాంధీ సూచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని తెలిపారు.గిరిజనులు, మైనార్టీలకు12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్.. అప్పుడు బీసీల గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. పదేళ్లలో బీసీలను ఏనాడు పట్టించుకోలేదని.. ఏ కార్యక్రమాన్ని సరిగా అమలు చేయలేదని మండిపడ్డారు. బీసీ కార్పొరేషన్‌తో పాటు ఇతర కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని విమర్శించారు. బీసీకు రుణాలు ఇవ్వకుండా మొండి చేయి చూపించారన్నారు. ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క పైసా నిధులు ఇవ్వలేదన్నారు. బీసీలపైన బీఆర్ఎస్ పార్టీకి అంత ప్రేమ ఉంటే కులగణనను



ఎందుకు ఆహ్వానించలేదని మరో ప్రశ్న వేశారు. కులగణనపైన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఎందుకు పాల్గొనలేదని అన్నారు. సామాజిక, ఉపాధి, విద్యా, రాజకీయంగా బీసీ వాటా కులగణనతో తేలిపోతుందని... దానికి అనుగుణంగా వాటా దక్కుతుందన్నారు.రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్నట్లు కవిత ఆరోపణల్లో అర్థం లేదన్నారు. గందరగోళాన్ని సృష్టించడం కోసం ఆమె డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 వ తేదీన బహిరంగ సభ నిర్వహిస్తామని కవిత అంటున్నారని.. సభ నిర్వహించడానికి కవిత ఎవరు అంటూ విరుచుకుపడ్డారు. కవిత నాయకత్వంలో జరిగే సభకు బీసీలు ఎవరూ హాజరుకావొద్దని పిలుపునిచ్చారు. అగ్రకులాల చెప్పు చేతల్లో ఉద్యమాలు చేయాల్సిన కర్మ బీసీలకు లేదన్నారు. లిక్కర్ కేసును జనం దృష్టి మళ్లించడానికి కవిత బీసీ డ్రామాలు ఆడుతున్నారని విమర్శలు గుప్పించారు. లిక్కర్ దందాలో ఆరు నెలలు జైల్లో ఉండొచ్చిన కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు అన్ని రకాలుగా న్యాయం చేస్తున్నారని.. బీసీ రిజర్వేషన్లు పెంచేది కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు
## క్రియ పిల్లల పండుగలో డాక్టర్ జయప్రకాశ్ నారాయణ

సర్పవరం జంక్షన్ (కాకినాడ), డిసెంబరు 29(శాసనసభ) : "విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు.అప్పుడే సమాజంలో ప్రతిభ వికసిస్తుంది" అని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు, రిటైర్డు ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ అన్నారు. ఆదివారం కాకినాడ జేఎన్‌టీయూలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి అంతర పాఠశాలల సాంస్కృతిక పోటీల క్రియ పిల్లల పండుగ ముగింపు వేడుకలో ఆయన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీల్లో ఏపీ, తెలంగాణకు చెందిన సుమారు 11 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో క్రియ సంస్థ కార్యదర్శి ఎస్ఎసఆర్ జగన్నాథరావు పాల్గొన్నారు.

## ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కీలక పరిణామం



శాసనసభ / హైదరాబాద్ : ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులోని వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి ఏసీబీ అందజేసింది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక శాఖ రికార్డ్స్, హెచ్ఎండీఏ చెల్లింపుల వివరాలు, హెచ్ఎండీఏ చేసుకున్న ఒప్పంద పత్రాలతో పాటు ఎఫ్ఐఆర్‌ను ఈడీకీ ఏసీబీ అందజేసింది.అలాగే ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో హైకోర్టులో ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కౌంటర్‌లో కీలక అంశాలను ఏసీబీ ప్రస్తావించింది. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగించడంతో పాటు నేరపూరిత దుష్ప్రవర్తనకు కేటీఆర్ పాల్పడ్డారని కౌంటర్లో ఏసీబీ పేర్కొంది. కేబినెట్ నిర్ణయం, ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే చెల్లింపులు చేయాలని అధికారులపై కేటీఆర్ ఒత్తిడి చేశారని.. అనుమతులు లేకుండా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు బదిలీ చేశారని తెలిపారు. దీని వలన హెచ్ఎండీఏకు రూ.8 కోట్లు అదనపు భారం పడిందని... అసంబద్ధమైన కారణాలు చూపి కేసును కొట్టివేయాలని అడగడం దర్యాప్తును అడ్డుకోవడమే అని వెల్లడించింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌కు విచారణ అర్హత లేదని ఏసీబీ కౌంటర్‌లో పేర్కొంది. అధికారుల నుంచి అనుమతి పొందిన తర్వాతనే కేటీఆర్‌పైన ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ తెలిపింది.రాజకీయ కక్షతోనో, అధికారులపై ఒత్తిళ్లతోనూ కేసు నమోదు చేశామనడం సరైనది కాదని వెల్లడించింది. మున్సిపల్ శాఖ ఒప్పందాలు కుదుర్చుకున్నప్పుడు బిజినెస్ రూల్స్‌ను ఉల్లంఘించారని తెలిపింది. ఎఫ్ఈఓకు చెల్లింపులు జరపాలని స్వయంగా కేటీఆర్ వెల్లడించినట్లు తానే చెప్పారని.. ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ ఆలస్యం అయినందున కేసు కొట్టివేయాలని కోరడం సరైంది కాదని ఏసీబీ తెలిపింది. తీవ్రమైన అభియోగాలు ఉన్నప్పుడు ప్రాథమిక విచారణ లేకుండానే కేసు నమోదు చేయవచ్చన్న సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయన్న కౌంటర్‌లో ఏసీబీ పేర్కొంది.

## అమిత్ షా ఇప్పటికైనా తప్పును ఒప్పుకో.. లేదంటే



శాసనసభ / హైదరాబాద్ : జాతిపిత మహాత్మా గాంధీ సౌత్ ఆఫ్రికా నుంచి భారతదేశానికి వచ్చి ఇక్కడ జరుగుతున్న అసమానత్వం, పేదలకు అన్యాయం జరుగుతుందని తెలుసుకున్నారని..1924 లో ఏఐసీసీ అధ్యక్షుడు అయ్యారని మాజీ ఎంపీ హనుమంతరావు అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. అహింస పద్ధతిలో స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలక పాత్ర మహాత్మా గాంధీ పోషించారన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌ను అవమానిస్తున్నారని మండిపడ్డారు. భారతరత్నకు గౌరవం ఇస్తున్నాం అన్నప్పుడు అమిత్ షా అటువంటి వాఖ్యలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. అంబేద్కర్ బలహీన వర్గాల దేవుడన్నారు. అంటరాని తనం నుంచి విముక్తి చేసేందుకు రిజర్వేషన్ ఇచ్చిన దేవుడు అంబేద్కర్ అని చెప్పుకొచ్చారు.ఇతరులు అంబేద్కర్‌ను అవమానిస్తే.. కేసులు పెట్టి జైల్లో వేసేవారన్నారు. కానీ హోం మంత్రి అమిత్ షా మీద చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా ఇప్పటికైనా తప్పు చేశానని ఒప్పుకొని క్షమాపణలు అడగాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద అవమానం తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదన్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పకపోతే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. అమిత్ షా మీద ఎస్సి, ఎస్టీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. దీని మీద ఆర్ఎస్ఎస్, బీజేపీ మాట్లాడటం లేదన్నారు.సంధ్య థియేటర్ ఘటన గురించి బీజేపీ ఐటీ సెల్‌లో పని చేసే వ్యక్తి చెప్పిన వ్యాఖ్యలపై వీహెచ్ అభ్యంతరం తెలిపారు. హీరో అల్లు అర్జున్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని సదరు వ్యక్తి ఆరోపిస్తున్నాడని తెలిపారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ది బ్లాక్ మెయిల్ కల్చర్ కాదని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి రాష్ట్ర ప్రభుత్వాలు కూల్చడమే లక్ష్యమని అన్నారు. కుల గణన బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు చేయడం లేదని వీ. హనుమంతరావు ప్రశ్నించారు.

## వజ్రావజ్రాన్ని అందించారు నితీశ్ తండ్రితో గవాస్కర్



మెల్‌బోర్న్: నితీశ్ కుమార్ తండ్రి ముత్యాలు భారత మాజీ కెప్టెన్, కామెంటేటర్ సునీల్ గవాస్కర్‌ను బ్రాడ్‌కాస్టర్ బాక్స్‌లో ప్రత్యేకంగా కలిశాడు.ఆ సమయంలో గవాస్కర్‌కు ముత్యాలు పాదాభివందనం చేయడంతో.. సన్నీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఈ సందర్భంగా 'మీ వల్లే ఈరోజు నాకళ్లలో నీళ్లు తిరిగాయి. మీ త్యాగం వల్లే దేశానికి ఓ వజ్రం లభించింద'ని గవాస్కర్ కొనియాడాడు. హృద్యమైన ఆ దృశ్యాన్ని చూసి నితీశ్ తల్లి కూడా ఉబికి వస్తున్న కన్నీటిని ఆపుకోలేక పోయింది. ఆ తర్వాత ముత్యాలు విలేకరులతో మాట్లాడుతూ.. నితీశ్ 99 రన్స్ వద్ద ఉన్నప్పుడు తానెంతో ఒత్తిడికి గురయ్యానని చెప్పాడు. అయితే, సిరాజ్ జాగ్రత్తగా ఆడడంతో తన కుమారుడికి సెంచరీ పూర్తి చేసే అవకాశం వచ్చిందని అన్నాడు. ఇందుకు సిరాజ్‌కు కృతజ్ఞతలు చెప్పాడు. ముత్యాలు తెలుగులో మాట్లాడగా, నితీశ్ సోదరి తేజస్వి ఇంగ్లిషలో తర్జుమా చేసింది. తేజస్వి ప్రస్తుతం ఉజ్బెకిస్థాన్‌లో మెడిసిన్ చదువుతోంది.'ఈ అపురూప క్షణాలకు దూరం కావద్దన్న ఆలోచనతోనే ఆస్ట్రేలియా వచ్చాం. తమ్ముడి కోసం నాన్న ఎంతో కష్టపడ్డారు. బయటకు వెళ్లినప్పుడు తన కోసం కాకుండా నితీశ్ కోసమే ఆహారం తీసుకెళ్లేవారు. ప్రాక్టీస్ ముగిసేంతవరకు కనిపెట్టుకొని ఉండేవార'ని తేజస్వి తెలిపింది. తన తల్లి కూడా నితీశ్‌కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసిందని చెప్పింది. ఎంత ఎదిగినా తన తమ్ముడు ఒదిగి ఉంటాడనే నమ్మకాన్ని వ్యక్తం చేసింది. పేదరికం నుంచి వచ్చిన అతడికి అన్నీ తెలుసని చెప్పింది.

శాసనసభ
తెలుగు దినపత్రిక
సోమవారం 30 డిసెంబర్ - 2024

## మామ, బావమరిదిపై కోపంతో హరీశ్ రావు విచారణ కోరారన్న మంత్రి



శాసనసభ / హైదరాబాద్ : ఓఆర్ఆర్ టోల్ లీజు అంశంలో కేసీఆర్, కేటీఆర్ లను ఇరికించేందుకే హరీశ్ రావు అసెంబ్లీలో సిట్ కోరారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. మామ మీద కోపంతోనూ, బావమరిది మీద కోపంతోనో హరీశ్ రావు విచారణ కోరారని, సీఎం విచారణకు ఆదేశించారని వివరించారు. ఓఆర్ఆర్ అమ్ముకున్న వాళ్లపై విచారణకు జరుగుతుందని వెల్లడించారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం ఓఆర్ఆర్ ను రూ.7 వేల కోట్లకు అమ్ముకుందని ఆరోపించారు. ఇప్పటికే ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు నడుస్తోందని... ఇందులో ఒకరో, ఇద్దరో జైలుకు వెళతారని, ఓఆర్ఆర్ వ్యవహారంలోనూ జైలుకెళ్లడం ఖాయమని అన్నారు.

## అల్లు అర్జున్ అభిమానుల నుంచి ప్రాణహాని ఉందంటూ పోలీసులను ఆశ్రయించిన ఓయూ జేఏసీ నేతలు

ఇటీవల సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో హైదరాబాదులో హీరో అల్లు అర్జున్ నివాసంపై ఓయూ జేఏసీ నేతలు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలపై జేఏసీ నేతలపై కేసు నమోదైంది. తాజాగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అల్లు అర్జున్ అభిమానుల నుంచి తమకు ప్రాణహాని ఉందంటూ ఓయూ జేఏసీ నేతలు పోలీసులను ఆశ్రయించారు. అల్లు అర్జున్ కు వెంటనే క్షమాపణ చెప్పాలంటూ తమకు బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయని విద్యార్థి జేఏసీ నేతలు ఓయూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చంపేస్తామని అల్లు అర్జున్ ఫ్యాన్స్ బెదిరించారని తెలిపారు. అల్లు అర్జున్ అభిమానుల పేరుతో ఇలాంటి బెదిరింపు కాల్స్ వందల సంఖ్యలో వచ్చాయని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ఫోన్ నెంబర్లను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని తెలిపారు. తమను బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఓయూ జేఏసీ నేతలు పోలీసులను కోరారు.

## తండ్రీకొడుకులు ఇద్దరినీ ఇరికించేందుకే హరీశ్ రావు సిట్ కోరారు: మంత్రి కోమటిరెడ్డి

ఓఆర్ఆర్ టోల్ లీజు అంశంలో కేసీఆర్, కేటీఆర్ లను ఇరికించేందుకే హరీశ్ రావు అసెంబ్లీలో సిట్ కోరారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. మామ మీద కోపంతోనూ, బావమరిది మీద కోపంతోనో హరీశ్ రావు విచారణ కోరారని, సీఎం విచారణకు ఆదేశించారని వివరించారు. ఓఆర్ఆర్ అమ్ముకున్న వాళ్లపై విచారణకు జరుగుతుందని వెల్లడించారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం ఓఆర్ఆర్ ను రూ.7 వేల కోట్లకు అమ్ముకుందని ఆరోపించారు. ఇప్పటికే ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు నడుస్తోందని...ఇందులో ఒకరో,ఇద్దరో జైలుకు వెళతారని, ఓఆర్ఆర్ వ్యవహారంలోనూ జైలుకెళ్లడం ఖాయమని అన్నారు.

## 'మన్ కీ బాత్'లో అక్కినేని నాగేశ్వరరావును గుర్తుచేసుకున్న మోదీ

ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమం నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. తాజా ఎపిసోడ్ లో మోదీ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని అన్నారు. వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను తొలిసారిగా మన దేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని మోదీ పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగంలో తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీరంగ ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. బాలీవుడ్ దర్శకుడు తపన్ సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజ్ కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు.

## కన్హా శాంతివనాన్ని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

వనమంతా తిప్పి చూపించారు. కన్హా శాంతివనం ఆవరణలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్ లో వివిధ రకాల వంగడాల అభివృద్ధి, మొక్కల పెంపకానికి సంబంధించిన విధానాలను శాంతి వనం నిర్వాహకులు సీఎంకు వివరించారు. శాంతి వనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెయిన్ ఫారెస్ట్ ను, మెడిటేషన్ సెంటర్ హాలును సందర్శించిన సీఎం రేవంత్ అక్కడ ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, కాలే యాదయ్య, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సందేహం లేదు..రాబోయేది గులాబీ జెండా శకమే

ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పటివరకు కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకే పరీక్షలు నిర్వహిస్తోందని ఎద్దేవా చేశారు. ఆటో కార్మికులకు ఇబ్బందులు అన్నీఇన్నీ కాదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఉచిత సదుపాయం కల్పించిన ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల సంఖ్యను తగ్గించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు శిష్యుడని అన్నారు. రేవంత్ సర్కారు తెలంగాణ తల్లి స్థానంలో కాంగ్రెస్ మాతను ఏర్పాటు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మన పొట్టమీద కొట్టడమే కాదని, మన సంస్కృతిపై కూడా దాడి చేస్తున్నదని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలకు పాల్పడినా భయపడే ప్రసక్తే లేదని, మళ్లొకసారి నిజామాబాద్ దమ్ము ఏమిటో సీఎం రేవంత్ రెడ్డికి రుచి చూపిద్దామని కవిత పిలుపునిచ్చారు.

## ఏడాదిలో మీ పాలనా వైఫల్యానికి ఇంతకంటే నిదర్శనమేంటి?: హరీశ్‌రావు

పిల్లలు బతికుంటే చాలని తల్లిదండ్రులు అనుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలి."ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గురుకులాల దీనస్థితి చూస్తే.. బాసర సరస్వతి తల్లి మనసు తల్లడిల్లుతోంది. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు 'ఈ బువ్వ మేం తినలేం, మమ్మల్ని తీసుకెళ్లండి' అని తల్లిదండ్రులను వేడుకుంటున్నారు. అనంతపేట్ కేజీబీవీ పాఠశాలలో కలుషితాహారం తిని 10 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలైన దుస్థితి. కాంగ్రెస్ ఊదరగొట్టిన మార్పు ఇదేనా? ఏడాదిలో మీ పాలనా వైఫల్యానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది?" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## తిరుమలలో అందర్నీ సమానంగా చూడాలి.టీటీడీకి శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి



శాసనసభ / హైదరాబాద్ : .తిరుమలలో శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించకపోవడంపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మరోసారి అసహనం వ్యక్తం చేశారు.తెలంగాణ ఆలయాల్లో అందర్నీ సమానంగా చూస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. తిరుమలలోనూ అందర్నీ సమానంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.గద్వాల నియోజకవర్గంలోని జములమ్మ అమ్మవారిని ఆదివారం నాడు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. అనంతరం గద్వాల బీఆర్ఎస్ నాయకుడు బాసు హనుమంత నాయుడు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు ఆంధ్రా ప్రాంతంతో ఉన్న ఏకైక సంబంధం తిరుపతి అని తెలిపారు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డ కూడా తిరుమల శ్రీవారిని దర్శించుకుని తలనీలాలు సమర్పించుకోవాలని అనుకుంటారని పేర్కొన్నారు. తిరుమల బ్రహ్మోత్సవాలకు గద్వాలలో నేసిన పట్టుచీరను సమర్పించడం ఆనవాయితీగా వస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూడా హైదరాబాద్‌లోనే ఉంటారని తెలిపారు. ఇప్పటివరకు తెలంగాణ, ఏపీ అనే తేడా లేకుండా తిరుమలలో శ్రీవారి దర్శనాలు కల్పించారని శ్రీనివాస్ గౌడ్. కానీ ఇప్పుడు తెలంగాణ భక్తులు, రాజకీయ నాయకులపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. సడెన్‌గా సిఫారసు లేఖలు ఆపితే భేదాభిప్రాయాలు వస్తాయని పేర్కొన్నారు. తక్షణమే తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించాలని టీటీడీని కోరారు. దేవుడి దగ్గర అంతా సమానమేనని.. దీంట్లో రాజకీయం ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు.

# నేను బీజేపీలో ఉన్నందుకు గర్వపడుతున్నాను



శాసనసభ / హైదరాబాద్ : నేను బీజేపీలో ఉన్నందుకు గర్వపడుతున్నానని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 140 కోట్ల ప్రజలున్న మన భారత దేశం ప్రశాంతంగా ఉండడానికి కారణం బీజేపీ, మన నాయకుడు మోదీ అని ప్రజలందరికీ అర్థం అయ్యిందన్నారు. తెలంగాణ లో హైదారాబాద్ చుట్టు గెలిచిన పార్టీ మనదని, GHMC ఎన్నికల్లో వికసించేది కూడా బీజేపీనే అని ఆయన వ్యాఖ్యానించారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అధికార పార్టీకి 40 శాతం ఓట్లు వస్తే బిజెపికి 35% ఓట్లు వచ్చాయి. ఇక భవిష్యత్తు భారతీయ జనతా పార్టీదే అని ఈటల రాజేందర్ అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. బీజేపీ పార్టీలో జాయిన్ అయిన నేరెడ్ మేట్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, ఆకారం సాయి తదితరులు చేరారు. అనంతరం ఈటల మాట్లాడుతూ.. ఏ పార్టీలో అయినా జాతీయ అధ్యక్షుడు దగ్గరనుండి గ్రామస్థాయి కార్యకర్త వరకు ఈ పార్టీ నాది అనే భావన లేకపోతే ఆ పార్టీ బ్రతకదు. ప్రతి ఒక్కరూ ఓనర్లె అని ఆయన అన్నారు. బీజేపీలో కూడా ప్రతి ఒక్కరూ ఓనర్ లెక్కనే ఉంటారని, ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బీజేపీ అని ఆయన అన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకత్వం వహిస్తున్న పార్టీ బీజేపీ అని ఈటల రాజేందర్ తెలిపారు. అంతేకాకుండా..'దేశానికి దిక్సూచి మోదీ తప్ప ఎవరు కనిపించడం లేదు అని సీనియర్ BRS, కాంగ్రెస్ నాయకులు ఈరోజు నాతో అన్నారు. ఆ మాటలు విని నేను గర్వపడ్డా. మహాభారతంలో సంజయుడికి మాత్రమే ఎక్కడ ఏం జరుగుతుందో చూసే శక్తి ఉండేది.. ఆయనే ధృతరాష్ట్రునికి యుద్ధంలో ఏం జరుగుతుందో కళ్ళకు కట్టినట్లు చెప్పేవాడు. కానీ ఈనాడు సెల్ ఫోన్ ద్వారా ప్రపంచంలో ఏం జరుగుతుందో ప్రతి సామాన్యుడు తెలుసుకుంటున్నాడు. ప్రతి ఒక్కరూ సంజయుడే. సిరియా, ఇరాక్, ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ లో జరుగుతున్న నరమేదాన్ని గమనిస్తున్నారు. 140 కోట్ల ప్రజలున్న మన భారత దేశం ప్రశాంతంగా ఉండడానికి కారణం బీజేపీ, మన నాయకుడు మోదీ అని అందరికీ అర్థం అయ్యింది. భారత జాతి అంతా అదే భావనకు వచ్చింది. మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి అధికారం ఇచ్చాం కానీ ఇంకా శక్తివంతం చేయాల్సిఉండే అనే అభిప్రాయం పార్లమెంటులో జరిగే పరిణామాలు చూసి అనుకుంటున్నారు. ఎక్కడో తప్పు జరిగింది.. ఆ శక్తి ఇచ్చి ఉంటే భారత్ ఇంకా సుభిక్షంగా ఉండేదని భావిస్తున్నారు. అందుకే ఏ ఎన్నిక జరిగినా బీజేపీకే పట్టం కడుతున్నారు. మోడీ ఆయురారోగ్యాలతో ఉండి వహించాలని కోరుకుంటున్నారు. ప్రపంచంలో ఏ మూలన ఉన్న నేను భారతీయుణ్ణి అని గర్వంగా చెప్పుకునే స్థితిని తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ గారిది. కరోనా కష్టకాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో ఉంటే మనది మాత్రం స్థిరంగా ఉండటమే కాదు ఇప్పుడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారతదేశం. 11 వ స్థానం నుండి 5వ స్థానానికి ఎదిగింది. మూడవ స్థానంలో నిలబెట్టాలి అనేది మోడీ గారి సంకల్పం. ప్రపంచంలో దేశానికి అయినా అన్నం పెట్టే స్థాయికి ఎదిగింది.

## రాష్ట్రంలో పోలీసుల వరుస ఆత్మహత్యలపై స్పందించిన డీజీపీ

రాష్ట్రంలో పోలీసుల ఆత్మహత్యలపై డీజీపీ జితేందర్ స్పందించారు. ఈ ఏడాదే కాదు.. ప్రతి సంవత్సరం కూడా ఏదో ఒక కారణంతో పోలీసులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. వీటికి పోలీసు శాఖ పరంగా ఎలాంటి సమస్యలు లేవని పేర్కొన్నారు. చాలాచోట్ల ఆర్థిక, వ్యక్తిగత ఇబ్బందుల కారణంగా పోలీసులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. కొన్ని కేసుల్లో మాత్రమే పని ఒత్తిడి కారణంగా సూసైడ్‌లు చేసుకుంటున్నారని వివరించారు. 2024 క్రైమ్ వార్షిక నివేదికను హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డీజీపీ జితేందర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. ఆత్మహత్య ఆలోచనలు రాకుండా పోలీసులకు ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన కేసులో దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గతేడాది తో పోలిస్తే 9.87 శాతం కేసులు పెరిగాయని డీజీపీ జితేందర్ తెలిపారు. గతేడాది 1,38,312 కేసులు నమోదవ్వగా.. ఈ ఏడాది 1,69,477 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. సైబర్ నేరాలు 43.44 శాతం పెరిగాయని చెప్పారు. ఈ ఏడాది 33,168 సైబర్ క్రైమ్ కేసులను నమోదు చేశామని తెలిపారు. 1525 కిడ్నాప్, 703 దొంగతనాలు, 58 దోపిడీలు, 856 హత్య, 2945 అత్యాచార కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. డయల్ 100కు 16,92,173 ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. కొత్త చట్టం వచ్చిన తర్వాత 85,190 కేసులను నమోదు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని డీజీపీ జితేందర్ తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1942 డ్రగ్స్ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. 142.95 కోట్ల విలువ చేసే 20 టన్నుల డ్రగ్స్‌ను సీజ్ చేశామని చెప్పారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. 48 డ్రగ్స్ కేసుల్లో నిందితులకు శిక్ష పడిందని చెప్పారు. దేశంలోనే అత్యధికంగా సైబర్ నేరగాళ్ల నుంచి రూ.2.42 కోట్ల నగదును రికవరీ చేశామని పేర్కొన్నారు. ఈ ఏడాది 85 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని పేర్కొన్నారు. ఒకటి రెండు ఘటనలు మినహా రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం ఉందని అన్నారు. మేజర్ ఇన్సిడెంట్‌లు ఏమీ జరగలేదని తెలిపారు.

## మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది.

జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 40కోట్ల మంది వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం తన 'మన్‌కీ బాత్'లో మహా కుంభమేళాను ప్రస్తావించారు. దీన్ని ఐక్యతా మేళాగా పేర్కొన్నారు. ఆధ్యాత్మికత,సంస్కృతి,భద్రత,ఆధునికతల మేళవింపుగా ఈ వేడుకను నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సాంస్కృతిక శాఖ తెలిపింది. దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించింది. భద్రత కోసం పారామిలిటరీ బలగాలు సహా 50 వేల మంది సిబ్బంది మోహరింపు కృత్రిమ మేధ సాంకేతికతతో కూడిన 2700 కెమెరాల ఏర్పాటు.. తొలిసారి అండర్‌వాటర్ డ్రోన్ల వినియోగం పోలీస్ స్టేషన్‌లలో సైబర్ హెల్ప్ డెస్క్‌లు, 56 మంది సైబర్ వారియర్ల బృందం అందుబాటులో కుంభమేళా సమాచారం తెలుసుకునేందుకు 11 భారతీయ భాషల్లో ఏఐ చాట్‌బాట్ శస్త్రచికిత్స, రోగనిర్ధరణ సౌకర్యాలతో కూడిన తాత్కాలిక ఆసుపత్రులు.. ఏకకాలంలో 200 మందికి చికిత్స అందించగల భీష్మ క్యూబ్ ఏర్పాటు 'నేత్ర కుంభ్' శిబిరం ద్వారా ఐదు లక్షల మంది యాత్రికులకు కంటి పరీక్షలు, మూడు లక్షలకుపైగా కళ్లద్దాల పంపిణీకి చర్యలు భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు వేలాది టెంట్లు, షెల్టర్లతో మహా కుంభ్‌నగర్ ఏర్పాటు..గూగుల్ మ్యాప్స్‌తో అనుసంధానం మార్గనిర్దేశం చేసేందుకు హిందీ, ఇంగ్లీష్, ప్రాంతీయ భాషలతో కూడిన 800 బోర్డుల ఏర్పాటు 92 రోడ్ల పునర్నిర్మాణం, 17 ప్రధాన రహదారుల సుందరీకరణ పనులు తుదిదశకు.. అదేవిధంగా 30 తేలియాడే వంతెన (పాంటూన్ బ్రిడ్జ్)ల నిర్మాణం అవాంఛనీయ ఘటనలు జరిగితే సకాలంలో స్పందించేలా పకడ్బందీ ఏర్పాట్లు.. అత్యాధునిక బహుళ-విపత్తు ప్రతిస్పందన వాహనాల మోహరింపు అగ్నిప్రమాదాలను కట్టడి చేసేందుకు నాలుగు ఆర్టిక్యులేటింగ్ వాటర్ టవర్స్ వాహనాలు అందుబాటులోలైటింగ్ కోసం సౌరశక్తి, పునర్వినియోగ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, ఒకేసారి ఉపయోగించే (సింగిల్ యూజ్) ప్లాస్టిక్‌పై నిషేధం దేశ సాంస్కృతిక వారసత్వం, వైవిధ్యాన్ని ప్రదర్శించేందుకు ప్రయాగ్‌రాజ్‌లో 'కళాగ్రామ్' ఏర్పాటు

## సంక్రాంతి తర్వాత మహోద్యమమే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రమంత్రి బండి సంజయ్ అల్టిమేటం



శాసనసభ / హైదరాబాద్ : సంక్రాంతి లోపు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొత్తం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కిషన్ రెడ్డి అధ్యక్షతన మహోద్యమం చేస్తామని అల్టిమేటం జారీ చేశారు. కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక లక్షలాది మంది విద్యార్థులు అల్లాడిపోతున్నారని బండి సంజయ్ అన్నారు. కాలేజీ యాజమాన్యాలు నష్టపోయి కాలేజీలు మూసుకునే దుస్థితి వచ్చిందని.. దీంతో ఫీజులు కట్టాలని విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం, కాలేజీ యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని చెప్పారు. సంక్రాంతిలోపు బకాయిపడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని అల్టిమేటం జారీ చేశారు. అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్ మండిపడ్డారు. ఇప్పటివరకు 25 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి.. 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు గప్పాలు కొడుతోందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగులు ఉద్యోగాల్లేక ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొనడం బాధాకరమని అన్నారు. యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ తుంగలో తొక్కిందని మండిపడ్డారు. నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇస్తామని మాట తప్పిందన్నారు. ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.48 వేలు బకాయి పడిందని.. బకాయి పడ్డ ఆ డబ్బును వెంటనే నిరుద్యోగులకు ఇవ్వాలని సూచించారు. అలాగే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలపై కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు అని బండి సంజయ్ విమర్శించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న పదేళ్లు సూపర్ ప్రధానిగా సోనియాగాంధీ కొనసాగుతూ రబ్బర్ స్టాంప్‌గా మార్చేసిందని ఆరోపించారు. అలాగే మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రజాప్రతినిధ్యం చట్టంలోని నిబంధనలను సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొస్తే.. ఆ ఆర్డినెన్స్ కాపీలను రాహుల్ గాంధీ చింపివేసి మన్మోహన్‌ను దారుణంగా అవమానించారని అన్నారు. కానీ మన్మోహన్ సింగ్ సేవలను గుర్తించి అధికారికంగా అంత్యక్రియలు నిర్వహించి ఆయనకు ఢిల్లీలోనే స్మారక స్థల్ నిర్మించేందుకు సిద్ధమైందని తెలిపారు. మాజీ ప్రధానిగా పనిచేసిన పీవీ నర్సింహారావు అంత్యక్రియలను ఢిల్లీలో నిర్వహించకుండా అవమానించిన కాంగ్రెస్ పార్టీకి.. మోదీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేదని అన్నారు.

## తెలంగాణకు పట్టిన దరిద్రం బీఆర్ఎస్ అని వ్యాఖ్యలు



శాసనసభ / హైదరాబాద్ : కేంద్రాన్ని ఎదిరించి ప్రశ్నిస్తే బీజేపీ కేసులు పెడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించడం పట్ల బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో స్పందించారు. కేటీఆర్ పై కేసుతో బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధం? అని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిపై పోలీసులు కేసులు పెడతారని, కోర్టు ముందు నిలబెడతారని... ఇందులో కేంద్రం పాత్ర ఏముంటుందని అన్నారు. కేసులతో భయపెట్టాలని తాము అనుకుంటే మొదట కేసీఆర్ నే ఎత్తుకెళ్లేవాళ్లమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు చచ్చిన పాముల వంటివారని, ఉనికిని చాటుకోవడానికే కేటీఆర్, కవిత, హరీశ్ రావు వంటి వారు ఎక్కడో ఓ చోట మాట్లాడుతుంటారని విమర్శించారు. కవిత ఓ మహిళ కాబట్టి సరిపోయిందని, లేకపోతే ఆమె చేసిన వ్యాఖ్యలకు తన సమాధానం మరోలా ఉండేదని రఘునందన్ రావు స్పష్టం చేశారు. మరీ అంత ఎగిరిపడొద్దు... జనాలు ఇప్పటికే ఓసారి బండకేసి కొట్టారు... ఇంకా ఎగిరిపడితే మళ్లీ బండకేసి కొడతారు అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు పట్టిన దరిద్రం బీఆర్ఎస్ అని విమర్శించారు.

# ఈనెల 31న పల్నాడు జిల్లాలో సీఎం పర్యటన.. షెడ్యూల్ ఇదే..!



అమరావతి / శాసనసభ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లుండి (31వ తేదీ)న పల్నాడు జిల్లాలో పర్యటించనున్నారు. నరసరావుపేట నియోజకవర్గం, యల్లమంద గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు సీఎం. ఉదయం 10.30 గంటలకు ఉండవల్లి నివాసం నుంచి పల్నాడు జిల్లాకు బయలుదేరనున్నారు సీఎం చంద్రబాబు. ఉదయం 10.50కి నరసరావుపేట మండలం, యల్లమంద గ్రామానికి చేరుకోనున్నారు. ఉదయం11.00 - 11.30 వరకు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. అనంతరం.. 11.35-12.35 వరకు లబ్ధిదారులతో సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 12.40-01.00 వరకు పల్నాడు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. 01.45 గంటలకు కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకోనున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. అనంతరం మధ్యాహ్నం 2.55 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకోనున్నారు సీఎం చంద్రబాబు.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 30 డిసెంబర్ - 2024 ‖ 5పేజీ

## కన్హ శాంతి వనాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి





**రంగారెడ్డి జిల్లా కలెక్టర్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 28 :** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హ గ్రామం లోని కన్హ శాంతి వనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం నాడు సందర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కన్హ శాంతి వనంలో గాలిబుడా సైంటిఫిక్ మొక్కను నాటారు. అనంతరం ముఖ్యమంత్రి కన్హ శాంతి వనంను సందర్శించి, అక్కడ పెంచుతున్న మొక్కలు, చెట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలోని ధ్యాన కేంద్రంను సందర్శించారు.ఈ సందర్భనలో ముఖ్యమంత్రి వెంట చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, హెల్త్ సెంటర్ గ్లోబల్ గైడ్ దేవర్ద్ దార్జి, ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గార్డెన్ లో సిపిఎం జిల్లా 10 వ మహాసభలపై సమావేశం

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్.

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 29 :** సిపిఎం రంగారెడ్డి జిల్లా 10వ మహాసభల సందర్భంగా ఇబ్రహీంపట్నం భారత్ గార్డెన్ లో ఆదివారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జాన్ వెస్లీ హాజరై మాట్లాడుతూ నవభారత రూపశిల్పి అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను వెంటనే పదవిని తొలగించాలని అన్నారు. దేశ ప్రజల సమానత్వాన్నీ కోరుతూ రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించిన హోం మంత్రి అమిత్ షాను చట్టసభల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు . దేశంలోనే 140 కోట్ల ప్రజల మనోభావాలను కించపరిచేలా అమిత్ షా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. అంబేద్కర్ ఒక కులానికో మతానికి సంబంధించిన వ్యక్తి కాదని దేశ ప్రజలందరూ సమానత్వం కలిగి ఉండాలని అందర్నీ ఉద్దేశించి రాజ్యాంగం రచించిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. అట్లాగే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వపాలన సంవత్సరం పూర్తయిందని, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి చాలా సమయం తీసుకున్నారు ఇంకా అనేక రకాల వాగ్దానాలు పెండింగ్లో ఉన్నాయి రెండు మూడు వాగ్దానాలు తప్ప మిగిలిన అన్ని వాగ్ధానాలను విస్మరిస్తున్నటువంటి పరిస్థితి కనబడుతుందని అన్నారు. మాట్లాడితే బస్సులు మహిళలకు ఉచిత ప్రయాణమని ముఖ్యమైన అంశంగా ఉన్నటువంటి మహాలక్ష్మి పథకాన్ని మాత్రం విస్మరించారని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మొత్తం రాష్ట్రానికి సంబంధించిన సీతారామ ప్రాజెక్టు పూర్తికాకుండానే ప్రారంభోత్సవాలు చేయడం ఇవన్నీ రైతాంగాన్ని, ప్రజలను పక్కదారి పట్టించేటటువంటి అంశాలని ఆయన అన్నారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ళను ఇస్తున్నామని





చెప్పి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతోని ఇందిరమ్మ కమిటీలు నిర్మించి అవసరం ఉన్నటువంటి వారికే కాకుండా వారి పార్టీ కార్యకర్తలకి ఇచ్చేటటువంటి పద్ధతిని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వాలు ఎలా అనుసరించాయో అదేతీరు కనపడతా ఉందని అన్నారు. వీటన్నిటిని కూడా ఈ మహాసభలలో చర్చిస్తున్నాం. వాగ్దానాలు చేయడం కాదు వాటిని అమలు చేయాల్సిన అవసరం ఉందని, రైతు రుణమాఫీ రెండు లక్షలు మీరి నటువంటి వారికి వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా వెంటనే ఇవ్వాలని సన్న వడ్లకు కాదు బోనస్ మొత్తం వడ్లకు ఇవ్వాలని, రంగారెడ్డి జిల్లాలో అసైన్మెంట్ భూములను డెవలప్మెంట్ పేరుతో పేదల నుండి లాక్కొని పెద్దలకు కట్టబెట్టే విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేటటువంటి పద్ధతులు అనుసరిస్తాఉన్నారని అన్నారు. ఫార్మాసిటీ పేరుతో సేకరించినటువంటి భూములను రైతులకు ఇస్తామని ఇవ్వడం లేదు ఇలాంటి అన్ని



విషయాల పైన సిపిఎం పార్టీ మహాసభలో చర్చించామన్నారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి తగిన పద్ధతుల్లో ప్రజలకు న్యాయం జరిగేటట్టుగా నిర్ణయాలు తీసుకోకపోతే రానున్న కాలంలో ఉద్యమాలు ఉధృతం చేసి ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు మా శ్రేణులన్నీ సిద్ధమవుతున్నాయని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిజి నరసింహ్మారావు, జిల్లా కార్యదర్శి భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య, సామేల్, మధుసూదన్ రెడ్డి, చంద్రమోహన్,కవిత, జగదీష్, జిల్లా నాయకులు జంగయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న వారే.. నిజమైన స్నేహితులు

## మద్ది జంగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

### పార్టీలకతీతంగా దాతలు ఆర్థికంగా సహాయం చేయండి.. గ్రామస్తులు




**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 29):.** మండల పరిధిలో చింతుల్ల గ్రామానికి చెందిన మద్ది జంగయ్య ఇటీవల కాలంలో సుమారు 15 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం చింతుల్ల ప్రభుత్వ పాఠశాల 1919-2000 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు. ఆయన భార్య, పిల్లలకు 20 వేలు ఆర్థిక సాయం అందించారు. అన్ని బంధాల కన్నా స్నేహబంధం గొప్పదని వారన్నారు. స్నేహితుడు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్నవాడే నిజమైన స్నేహితులని వారు అభిప్రాయపడ్డారు. స్నేహితుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మేమున్నాము అని భరోసా ఇచ్చారు. స్నేహితులంటే నమ్మకం, గౌరవం, ఒకరినొకరు ఆలోచనలు భావాలు ఒక్కటై పరస్పరం సహకారం ఆసక్తి కలిగి ఉండాలని కోరుకున్నారు. ఆ గ్రామంలోని పార్టీలకతీతంగా మద్ది జంగయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో జి బాలరాజు, వై కృష్ణ, డి మల్లేష్, వై మహేందర్, డి కుమార్, ఎం యాదగిరి, ఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం అకస్మికంగా తనిఖీ చేసిన

## పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి



**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ డిసెంబర్ 29 :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా ఉండే ప్రభుత్వం అని ఎలాంటి సమస్యా తలెత్తిన నేరుగా తమకు చెప్పవచ్చు ఆ సమస్య తగిన సమయంలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తా అని రైతులకు ధైర్యం ఇచ్చిన పి ఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి

## ఆట పాటతో స్నేహం పెరుగుతుంది.

### - ఝరాసంగం ఎస్సై నరేష్.



**జహీరాబాద్ శాసన సభ డిసెంబర్ 29** క్రీడలతో మానసికోలాసంతో పాటు స్నేహ సంబంధాలు పెరుగుతాయని ఝరాసంగం ఎస్సై నరేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఝరాసంఘం లో కంబాలపల్లి హనుమన్న పాటిల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ను చీలపల్లి మాజీ ఎంపీటీసీ ఆఫీస్ ఝరాసంగం మాజీ సర్పంచ్ జగదీశ్వర్ హనుమన్న పాటిల్ తనయుడు విజయ్ తో కలిసి ఎస్సై ప్రారంభించారు. క్రీడాకారులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీర దారుఢ్యం పెరుగుతుందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు సద్దాం జావీద్, ఇస్లాం, కాజా లను ఎస్ఐ అభినందించారు.

# ఆపరేషన్ చబుత్ర కార్యక్రమం చేపట్టిన

# జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్


**చండూర్ డిసెంబర్ 29 (శాసనసభ న్యూస్) :** నల్గొండ జిల్లా పట్టణంలో శనివారం రోజు ఆపరేషన్ చబుత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు డీఎస్పీ నేతృత్వంలో ఆపరేషన్ చబుత్ర కార్యక్రమం చేపట్టారు. ఆపరేషన్ చబుత్ర అంటే ఆవారాగా తిరిగే వారి బరతం పట్టడం అని అర్థం. పట్టణంలో గల్లి గల్లినీ జల్లెడ పట్టిన పోలీసులు. డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ శనివారం రోజు అర్ధరాత్రి రోడ్లపై ఆవారాగా తిరిగే 154 మందిని పట్టకున్నామని అన్నారు. 154 మందిలో డ్రంక్ %డ% డ్రైవ్ లో పట్టుబడ్డ 54 మంది మందుబాబులు, పోకిరీల నుంచి 88 బైకులు, 6 కార్లు, 15 ఆటోలు, 78 మోబైల్స్ స్వాదీనం చేసుకున్నామని అన్నారు. ఆవారాగా తిరిగే వాహనదారులు వాహనాలకు సైలెంసర్లు మార్చి ధ్వని కాలుష్యం చేస్తూ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి తగు జాగ్రత్తలు, సూచనలు, సలహాలు పాటించాలని ఆయన అన్నారు. మీ లాంటి వారి వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.







## గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 29 :** కొండమల్లేపల్లి సంత నుండి ఆదివారం నాడు అక్రమంగా పశువులను కొనుగోలు చేసి హైదరాబాద్ కబేలాకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు గోమాత విలువలు తెలియని కొందరు గోభక్షకులు. ప్రధాన రహదారిపై వాహన తనిఖీల్లో భాగంగా గోవులను తరలిస్తున్న అశోక్ లీలాండ్ గూడ్స్ వాహనాన్ని, పోలీసులు పట్టుకున్నారు . సబ్ ఇన్స్పెక్టర్ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం, టీఎస్ 27 టి 5803, నెంబర్ గల వాహనంలో హైదరాబాదు కబేలాకు అక్రమంగా తరలిస్తున్న మొత్తం ఎనిమిది ఆవులు,లేగదూడలను పట్టుకుని చింతపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించామన్నారు. అనంతరం కేసు నమోదు చేసుకుని, వెల్దండ వద్దనున్న గురునానక్ గోశాలకు గోవులను తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు, ఎస్సై యాదయ్య తెలిపారు.

# ఫార్మాసిటీ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

**కుర్మిద్ధ లో భారీ ర్యాలీ**

**రైతులతో అవగాహన సదస్సు**

**ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి**

**ఫార్మా వ్యతిరేక కమిటీ డిమాండ్**





**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 29):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మాసిటీ రద్దు చేస్తామని ప్రకటన చేసి, వెనకకి తగ్గడం ఫార్మా రైతులను మోసం చేయడమేనని ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ కవుల సరస్వతి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో కుర్మిద్ధ, మరల కుంట తండా గ్రామ రైతులు, గ్రామస్తులతో ఫార్మాసిటీ వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఫార్మా కంపెనీలో పక్కన ఉన్నచోట చుట్టు ప్రక్కన గ్రామాలు నాశనం అవుతాయని తెలియజేశారు. భూమి పాడై, పంటలు పండక, చెరువులో నీరు కలిసితమై, పశువులు చేపలు చనిపోయి గాలి కాలుష్యం వల్ల ఊపిరాడని పరిస్థితి ఉంటుందని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే పుట్టిన పిల్లలకు అంగవైకల్యం వస్తుందన్నారు. ప్రభుత్వం భూసేకరణ చేయడానికి సిద్ధమవుతుందన్నారు. రైతులు గ్రామ ప్రజలు భూములు ఇవ్వకుండా, భూసేకరణను అడ్డుకోవాలని రైతులను చైతన్యం చేశారు. ఫార్మా రద్దయి వరకు మన పోరాటం ఆగదని శపథం చేశారు. ఫార్మా అమలు అయితే మన భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుందని అవగాహన కల్పించారు. ఫార్మా గ్రామాలలో ప్రజలందరినీ చైతన్యం చేయాలని కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సామా నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

## మౌలికల సతుల కల్పనతో నిజాంపేట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...



**శాసనసభ / హైదరాబాద్ :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గాజుల సుజాత పత్తి కుంట చెరువు వద్ద దోబీ ఘాట్ నిర్మాణము, క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్ లో ప్రహరీ గోడ, బోర్ వెల్ వసతి, ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ నుంచి సాయిబాబా దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణము, చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు వంటి వసతులను కల్పించాలని ఎమ్మెల్యే ని కోరారు.అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు కేటాయించి కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం క్రిస్టియన్ ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి వెంటనే పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ షాప్ ఇవ్వాలి, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, రవికిరణ్, ఆగం రాజు, బొర్ర దేవి చందు ముదిరాజ్, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్రమౌళి, మేనేజర్ సౌమ్య, ఎన్విరాన్మెంటల్ ఏఈ సూకృతా రెడ్డి, సర్వేయర్ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు, పలు డివిజన్ల అధ్యక్షులు, స్థానిక నాయకులు, స్థానిక బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## చింతపల్లి, సబ్ ఇన్స్పెక్టర్ బి యాదయ్య.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 29 :** న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి. యాదయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.చుట్టుపక్కల వారికి ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని, యువత మద్యం తాగి, డీజే లు పెట్టి నృత్యాలు చేస్తూ, వాహనాలు అతివేగంతో నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజలు న్యూ ఇయర్ వేడుకల్లో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విందులు, వినోదాలు అంటూ ఎంజాయ్ చేసే క్రమంలో అర్ధరాత్రి దాటిన తర్వాత కేక్ కటింగ్ లు పటాకులు కాల్చి మత్తు పానీయాలు సేవించి విచ్చలవిడిగా విహరిస్తే కఠిన చర్యలు తప్పవని, తమ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్య వేక్షిస్తారని తెలిపారు.

# అల్లు అర్జున్ కు వెంటనే క్షమాపణ చెప్పాలంటూ తమకు బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయని విద్యార్థి జేఏసీ నేతలు



**శాసనసభ / హైదరాబాద్ :** ఇటీవల సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో హైదరాబాదులో హీరో అల్లు అర్జున్ నివాసంపై ఓయూ జేఏసీ నేతలు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలపై జేఏసీ నేతలపై కేసు నమోదైంది.తాజాగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అల్లు అర్జున్ అభిమానుల నుంచి తమకు ప్రాణహాని ఉందంటూ ఓయూ జేఏసీ నేతలు పోలీసులను ఆశ్రయించారు. అల్లు అర్జున్ కు వెంటనే క్షమాపణ చెప్పాలంటూ తమకు బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయని విద్యార్థి జేఏసీ నేతలు ఓయూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చంపేస్తామని అల్లు అర్జున్ ఫ్యాన్స్ బెదిరించారని తెలిపారు. అల్లు అర్జున్ అభిమానుల పేరుతో ఇలాంటి బెదిరింపు కాల్స్ వందల సంఖ్యలో వచ్చాయని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ఫోన్ నెంబర్లను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని తెలిపారు. తమను బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఓయూ జేఏసీ నేతలు పోలీసులను కోరారు

# శంషాబాద్ విమానాశ్రయంలో మద్యం మత్తులో ప్రయాణికురాలి హల్‌చల్




**శాసనసభ / శంషాబాద్ :** శంషాబాద్ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ విమానాశ్రయంలో మద్యం మత్తులో ఓ ప్రయాణికురాలు హల్‌చల్ చేసింది. హైదరాబాద్‌లోని ఓల్డ్‌సిటీకి చెందిన అఫ్రిన్ ఖాన్ అనే మహిళ శనివారం రాత్రి ఇండిగో విమానంలో ముంబై వెళ్లడానికి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంది.ఆమెకు ఇద్దరు మగవారి మధ్య సీటు కేటాయించడంతో తనకు వేరే సీటు వేరే కేటాయించాలని సిబ్బందిని ఆమె కోరారు.అందుకు నిరాకరించడంతో సిబ్బందితో పాటు తోటి ప్రయాణికులతో ఆమె వాదనకు దిగింది. ఆమె మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించిన విమానాశ్రయ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. కౌన్సెలింగ్ అనంతరం ఆమెను ముంబైకి పంపించారు.

# బీసీలపై కవితది మొసలి కన్నీరు



**శాసనసభ/ హైదరాబాద్:** బీసీలపై కల్వకుంట కవిత మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు హితవు పలికారు.సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన ఆదివారం సంఘీభావం తెలిపారు. బీసీలకు అన్యాయం జరుగుతుందని, బీసీ కులగణన చేయాలని కవిత డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్ బీసీలకు అన్యాయం చేశారని, బీఆర్ఎస్ నేతలు బీసీల గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. కేంద్రం, బీజేపీ భయపెట్టాలని చూస్తున్నట్లు కవిత చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటే గౌరవంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. గతంలోనూ మోదీ, ఈడీ, బోడీలని కవిత అన్నారని గుర్తు చేశారు. తిహాడ్ జైలుకు పోయి వచ్చినా కవిత మారలేదన్నారు. ఈ-ఫార్ములా రేసు కేసుతో కేంద్రానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం కట్టుబడి ఉంటానని, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని స్పష్టం చేశారు.

# పంతంగి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి




**చండూర్ డిసెంబర్ 29 (శాసనసభ న్యూస్):** సిపిఎం పంతంగి గ్రామ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు సిపిఎం పార్టీ కార్యాలయం ఎదుట ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నిధులు లేక గ్రామాలు విలవిలబోతున్నాయని అన్నారు దేశాన్ని పట్టుకొమ్మలు ఉన్న గ్రామాలు నేడు అంధకారంగా మారాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేసి గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించాలని అన్నారు. గ్రామంలో పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసీ రోడ్ లు ఎస్సీ కమ్యూనిటీ హాల్, కూరగాయల మార్కెట్ అసంపూర్తిగా నెలకొన్నమని అన్నారు. తక్షణమే పూర్తి చేయాలని దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు స్థానిక యువతకు స్థానిక పరిశ్రమలు ఉద్యోగా అవకాశాలు కల్పించాలని అన్నారు.దీక్షా శిబిరానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరు కిష్టయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ మద్దతు తెలియజేసి సంఘీభావం ప్రకటించారు. దీక్షా శిబిరం పాల్గొన్న వారిలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి, మండల కమిటీ సభ్యులు బోయ యాదయ్య, గ్రామ శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్, సబ్ శాఖ1 కార్యదర్శి నేరేడు మహేష్ శాఖ2 కార్యదర్శి నందగిరి వెంకటేష్, మహిళా శాఖ కార్యదర్శి మహిళ సోనీ, సీనియర్ నాయకులు చిట్యాల బుచ్చిరెడ్డి, కడగంచి మల్లయ్య, కడగంచి రాములు,గుండె పురం మల్లయ్య,గ్రామ కమిటీ సభ్యులు చిరిక అలివేలు, బోయ బాల్ నరసింహ, మీసాల లింగయ్య,బోయ మధు,నక్క లింగస్వామి,రోడ్డ శివ కుమార్,సిద్ధగోని శ్రీకాంత్,కడగంచి రాజేష్, సభ్యులు రోడ్డ భగత్ సింగ్, సుక్క శ్రీకాంత్, బర్రె రాజు పెరియర్, గుడ్డేటి సుజిత్, బోయ సాయి కిరణ్, చేకూరి రమేష్, సప్పిడి కౌసల్య, బర్రె శశిధర్, నక్క నాగరాజ్, బోయ పృథ్వీరాజ్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ఆర్థిక సహాయం

## నెల రోజుల వ్యవధిలో మూడు కుటుంబాలకు 40వేల రూపాయల ఆర్థిక సహాయం



**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ డిసెంబర్ 29 :** కేఎంపీ హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన జోరీగల ఆంజనేయులు కుటుంబానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆంజనేయులు భార్య పుష్పలత కిడ్నీ సంబంధిత వ్యాధితో రెండు రోజుల క్రితం చనిపోయింది .వారి ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండడంతో హెల్పింగ్ హాండ్స్ సొసైటీ సభ్యులు శనివారం ఆంజనేయులు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా 15 వేల రూపాయల ఆర్థిక సహా యాన్నిఅందించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి చేయూతగా తమ శక్తి కొలది మిత్రుల సహకారంతో కొంత ఆర్థిక సహకారాన్ని చేస్తున్నామ న్నారు. నెల రోజుల వ్యవధిలో మూడు కుటుం బాలకు 40 వేల రూపాయలు అందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సొసైటీకి ఆర్థిక చేయూతనిస్తూ మాకు ప్రోత్సాహనిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మిత్ర బృందం సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము,కూన భాను చందర్,విప్పలపల్లి జితేందర్ యాదవ్, అలు గుబెల్లి నాగార్జున రెడ్డి, అలుగుల సాల్ రెడ్డి, కొండమీది అంజయ్య, బోనగిరి వెంకటేశ్వర్లు, గ్యార యాదగిరి, దండు రవికుమార్, ఆదిరాల రమేష్, వస్కుల ప్రవీణ్, అందుగుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప మనసు చాటుకున్న మంత్రి కోమటిరెడ్డి.. చదువుల తల్లికి ఆర్థిక సాయం



**శాసనసభ/ హైదరాబాద్:** తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. తన కుమారుడి పేరు మీద.. ప్రతీక్ ఫౌండేషన్ స్థాపించి తరచూ ఏదో రకంగా సమాజ సేవ చేస్తూ..పేద ప్రజల ముఖాల్లో విసిరే చిరునవ్వులో తన కుమారున్ని చూసుకుంటుంటారు మంత్రి కోమటిరెడ్డి. ఈ క్రమంలోనే.. ఇటీవల సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మరణించటంతో పాటు ఆమె కుమారుడు శ్రీతేజ్ కోమాలోకి వెళ్లిన విషయం తెలిసిందే. కాగా.. బాధిత కుటుంబానికి ఫౌండేషన్ తరఫున రూ.25 లక్షల నగదుసాయాన్ని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అందించారు. తాజాగా.. మరో గొప్పపని చేసి తన ఉదారత చాటుకున్నారు.ఇటలిలోని ప్రఖ్యాత విద్యాసంస్థ పాలిటెన్సికో డి టోరినోలో ఆర్కిటెక్చర్ కన్‌స్ట్రక్షన్‌లో మాస్టర్స్‌లో సీటొచ్చినా.. వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేని విద్యార్థిని ప్రణవి చొల్లేటి పరిస్థితిని తెలుసుకుని చలించినపోయిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. వెంటనే స్పందించారు. ప్రణవిని ఇంటికి పిలిపించుకుని మాట్లాడారు. ప్రతీక్ ఫౌండేషన్ తరపున వెంటనే లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. తన చదువుకు అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చారు. ఏ అవసరం వచ్చినా తానున్నానని ప్రణవికి కోమటిరెడ్డి భరోసా ఇచ్చారు.ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి చదువు ఆగిపోతే.. వారి జీవితం ఆగిపోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిభ కలిగిన ఏ విద్యార్థి చదువు ఆగిపోకూడదని కోమటిరెడ్డి పేర్కొన్నారు. జీవితాలను మార్చే ఆయుధం చదువు ఒక్కటేనని.. మంత్రి అభిప్రాయపడ్డారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన సాయంపై స్పందించిన ప్రణవి.. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎంతో అప్యాయంగా మాట్లాడారన్నారు. తామేవరమో తెలియకపోయినా తమ కష్టం తెలుసు కొని..ఇంటికి పిలిచి స్వీట్లు ఇచ్చి మర్యాద చేశారని చెప్పుకొచ్చారు. తన చదువులకు అండగా ఉంటానని చెప్పారని ప్రణవి ఎమోషనల్ అయ్యారు. అప్పటికప్పుడే ఆర్థిక సహాయం చేసినట్టు తెలిపారు. తన చదువుల బాధ్యత తీసుకుంటానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట ఇచ్చినట్టు ప్రణవి తెలిపారు. మంత్రి చేసిన సాయంపై ప్రణవి హర్షం వ్యక్తం చేశారు.పేద విద్యార్థుల చదువులకు అండగా నిలబడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రణవి కృతజ్ఞతలు తెలిపారు.

# సంధ్య థియేటర్ మేనేజ్ మెంట్ కు పోలీసుల షోకాజ్ నోటీసులు




**శాసనసభ/ హైదరాబాద్ :** పుష్ప-2 ప్రీమియర్స్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన నేపథ్యంలో... హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ యాజమాన్యానికి చిక్కడపల్లి పోలీసులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఈ ఘటనపై నమోదైన కేసులో థియేటర్ మేనేజ్ మెంట్ వ్యక్తులను కూడా నిందితులుగా పేర్కొన్నారు. కాగా, పోలీసుల నోటీసులపై సంధ్య థియేటర్ యాజమాన్యం సమాధానమిచ్చింది. తమ న్యాయవాదుల ద్వారా చిక్కడపల్లి పోలీసులకు లేఖను పంపింది. తమ థియేటర్ కు అన్ని అనుమతులు ఉన్నాయని ఆ లేఖలో స్పష్టం చేసింది.45 ఏళ్లుగా థియేటర్ నిర్వహిస్తున్నామని, గతంలో ఎప్పుడూ ఇటువంటి ఘటన చోటుచేసుకోలేదని వెల్లడించింది. డిసెంబరు 4వ తేదీ రాత్రి పుష్ప-2 ప్రీమియర్ షో ప్రదర్శిస్తున్న సమయంలో థియేటర్ లో 80 మంది సిబ్బంది విధుల్లో ఉన్నారని తెలిపింది. డిసెంబరు 4, 5 తేదీల్లో సంధ్య థియేటర్ ను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఎంగేజ్ చేసుకుందని వివరించింది. గతంలో అనేక సినిమాల విడుదల సమయంలో ఆయా చిత్రాల హీరోలు తమ థియేటర్ కు వచ్చారని వెల్లడించింది. థియేటర్ కు వచ్చే వారి కోసం కార్లు, బైక్ లకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కూడా ఉందని తెలిపింది. ఈ మేరకు పోలీసులకు ఆరు పేజీల లేఖతో సంధ్య థియేటర్ మేనేజ్ మెంట్ సమాధానమిచ్చింది

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు..



**శాసనసభ/ హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్ములేకనే తనపైన, కేటీఆర్‌పైన అక్రమ కేసులు పెడుతున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. నిజామాబాద్‌లో ఇవాళ జరిగిన బహిరంగసభలో ఆమె ప్రసంగించారు.అనేక ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా పిడికిలి ఎత్తి, అన్నీ ఎదిరించి వచ్చానని, తాను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డనని, దేనికీ భయపడనని అన్నారు. మాది భయపడే రక్తం కాదని, భయపెట్టే రక్తమని చెప్పారు.తాము ఏ తప్పు చేయలేదని, కాబట్టి భయపడే ప్రసక్తే లేదని కవిత అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ కార్యకర్తలు నిప్పు కణికల్లా బయటికి వస్తారని చెప్పారు. కేంద్రాన్ని ఎదురించి ప్రశ్నిస్తే బీజేపీ కేసులు పెడుతోందని విమర్శించారు.ఇక రాష్ట్రంలో అక్రమ కేసులపై గురించి అయితే చెప్పనవసరం లేదని, సీఎం పేరు మర్చిపోయినా.. రైతులు భూములు ఇవ్వకపోయినా కేసులు పెడుతున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకింత భయమని ప్రశ్నించారు.బరువు ఎత్తుకున్నోడు ఓపికతో ఉండాలని, సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర ఆ ఓపిక లేదని కవిత విమర్శించారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించడానికే అధికారం ఇచ్చారన్న విషయాన్ని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మరిచిపోయాయని ఎద్దేవా చేశారు. తాము పోరాటం చేసి రాష్ట్రాన్ని తీసుకొచ్చిన వాళ్లమని, గట్టిగా నిలబడుతామని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.

# అక్కినేని నాగేశ్వరరావు కృషిని ప్రశంసించిన నరేంద్ర మోడీ



**శాసనసభ / హైదరాబాద్:** 2024లో తన శత జయంతిని పూర్తి చేసుకున్న భారతీయ సినీ దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావు అమూల్యమైన సేవల్ని ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రస్తావించారు."అక్కినేని నాగేశ్వరరావు తన కృషితో తెలుగు సినిమాని కొత్త శిఖరాలకు తీసుకెళ్లారు. ఆయన సినిమాల్లో భారతీయ సంస్కృతి, వారసత్వం, విలువల వ్యవస్థను ఎంతో గొప్పగా పెంపొందించారు' అని తెలియజేశారు.ANRతన ఏడు దశాబ్దాల కెరీర్‌లో తెలుగు సినిమా వృద్ధి, విజయంలో కీలక పాత్ర పోషించిన అనేక బ్లాక్‌బస్టర్‌లను అందించారు. అన్నపూర్ణ స్టూడియోస్‌ను నిర్మించడం ద్వారా తెలుగు ఫిలిం ఇండస్ట్రీని హైదరాబాద్‌కు తీసుకురావడంలో కూడా కీలక పాత్ర పోషించారు.తెలుగు, భారతీయ సినిమాకు ఆయన చేసిన అపారమైన కృషికి గుర్తింపుగా పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డులతో సత్కరించారు. ఈ సంవత్సరం, భారత ప్రభుత్వం అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి పురస్కరించుకుని ప్రత్యేక స్టాంపును విడుదల చేసింది. గోవాలోని IFFIలో ప్రత్యేక నివాళిగా ANR క్లాసిక్ చిత్రాలను ప్రదర్శించారు. ANR శతజయంతి జన్మదినాన్ని పురస్కరించుకుని, ANR ఫ్యామిలీ ఒక గ్రాండ్ ఈవెంట్‌ను నిర్వహించింది, ఈ వేడుకలో లెజెండరీ యాక్టర్ అమితాబ్ బచ్చన్, మెగాస్టార్ చిరంజీవిని ANR జాతీయ అవార్డుతో సత్కరించారు.

# బల్లి కరిస్తే ఏం జరుగుతుంది? బల్లి పడిన ఆహారం తింటే ప్రమాదమా?

గోడమీద బల్లి మన శరీరంపై పడితే.. తాకితే చాలా మంది భయపడి పోతుంటారు. బల్లి విషపూరితమైన కూడా నమ్మకం ఉంది. అది మనపై పడినా లేదా తాకినా వెంటనే స్నానం చేయాలని పెద్దలు చెబుతుంటారు.అది కరిస్తే.. చాలా ప్రమాదమని.. చనిపోవచ్చని చెబుతుంటారు. బల్లి శరీరం నుంచి విషాన్ని విడుదల చేస్తుందని.. ఒక వేళ అది పడిన ఆహారం తింటే చాలా ప్రమాదమని భావిస్తుంటారు. వీటి గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం..



**బల్లి ఆహారంలో విషాన్ని వదులుతుందా?**
నిజానికి బల్లుల చుట్టూ చాలా అపోహలు ఉన్నాయి. అవి ఎదురైతే మంచిది కాదని, అపశకునమని అని కొందరు భావిస్తుంటారు. కొందరు మాత్రం లైట్ తీసుకుంటారు. ఆహారంలో బల్లి పడితే, అది విషపూరితం అవుతుందని కూడా చెబుతారు. కానీ.. బల్లి పడినంత మాత్రాన ఆహారం విషపూరితం కాదని.. నిజానికి బల్లుల్లో మనషులను చంపేంత విషం ఉండదట. పరిశోధనలు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. అయితే, ఒక్కోసారి బల్లి పడిన ఆహారాన్ని తీసుకుంటే వాంతులు, తలనొప్పి లాంటివి కలగొచ్చు. ఇవన్నీ అలర్జీ వల్లే వస్తాయి. ఈ లక్షణాలను మందులతో మనం తగ్గించుకోవచ్చు. ఈ విషయంలో మరింత లోతైన పరిశోధనలు జరగాల్సిన అవసరముంది.

**బల్లి కరిస్తే ఏం జరుగుతుంది?**
సాధారణంగా ఇళ్లలో కనిపించే బల్లులు విషపూరితమైనవి కావు. అలాగే వాటి చర్మం నుంచి బయటకు విషం రాదు. షపూరితమైనప్పటికీ, అవి ఎక్కువగా అడువుల్లో కనిపిస్తాయి. ఇళ్లల్లో మాత్రం కాదు. ఇళ్లల్లో కనిపించే బల్లులు సాధారణంగా కీటకాలను తినడం ద్వారా కడుపు నింపుకుంటాయి. వీటి వల్ల మనుషులకు ఎలాంటి ముప్పు ఉండదు. అయితే.. బల్లులు పరాన్నజీవులు. బ్యాక్టీరియాల్ని మోసుకెళ్లగలవు. దీంతో అవి సంక్రమణకు కారణమవుతాయి. బల్లుల మలం చాలా ప్రమాదం. ఆ మలాన్ని ఇంటి నుంచి నివారించాలి. ముఖ్యంగా బల్లి కాటు డేంజర్ అని గమనించాలి. అందుకే బల్లి కుడితే కొన్ని జాగ్రత్తలు పాటించాలి. బల్లి కుడితే.. భయాందోళనలకు గురికాకుండా కొన్ని చికిత్సలు చేసుకోవాలి. కుట్టిన చోటును శుభ్రమైన నీటితో కడగాలి. సబ్బుతో క్లీన్ చేసుకోవాలి. సెప్టిక్ కాకుండా అందుబాటులో ఉన్న మందు అప్లై చేయండి. పై చికిత్సల తర్వాత కూడా కరిచిన ప్రాంతంలో వాపు, నొప్పి ఉంటే వైద్యుణ్ని సంప్రదించండం చాలా ఇంపార్టెంట్.

# శీతాకాలంలో జ్వరంతో ఇబ్బంది పడుతున్నారా? ఇదిగో హోమ్ రెమెడీ

చలికాలంలో రోగనిరోధక పెరుగుతోంది. మారుతున్న వాతావరణంతో జలుబు, జ్వరం రావడం సాధారణ విషయం. చలికాలంలో చాలా మంది జలుబు, జ్వరంతో బాధపడుతుంటారు. జ్వరానికి అనేక కారణాలు ఉండవచ్చు.

వాతావరణంలో మార్పు, విపరీతమైన చలి కారణంగా ఫీవర్ వచ్చే ప్రమాదం ఎక్కువ. జ్వరం ఎక్కువ కాలం కొనసాగితే వైద్యులను సంప్రదించి అనేక రకాల మందులు వాడుతున్నారు. అయితే కొన్ని హోం రెమెడీస్ సహాయంతో మీరు జ్వరం నుంచి ఉపశమనం పొందవచ్చట. అవేంటో ఇప్పుడు చూద్దాం..



**కావాల్సిన పదార్థాలు..**
50 గ్రాముల శొంఠి చూర్ణం
50 గ్రాముల మిరియాల చూర్ణం
50 గ్రాముల ధనియాల చూర్ణం
50 గ్రాముల పసుపు
50 గ్రాముల తులసి చూర్ణం

**తయారీ విధానం**
ముందుగా స్టౌ వెలిగించుకుని ఓ గిన్నెలో 100 మిల్లీ లీటర్లు నీళ్లు పోసి వేడి చేసుకోవాలి. ఇవి వేడయ్యే లోపు మరో గిన్నెలో శొంఠి చూర్ణం, మిరియాలు, ధనియాలు, పసుపు, తులసి చూర్ణం వేసి బాగా కలపాలి. ఇప్పుడు మనం కలిపిన చూర్ణాన్ని ఒక చెంచాడు తీసుకుని ఈ నీటిలో వేసుకుని మరిగించుకోవాలి. బాగా మరిగిన తర్వాత స్టౌ ఆఫ్ చేసి వడబెట్టుకుంటే ఆయుర్వేద ఔషధం రెడీ అయినట్లే..

**ఎంత మోతాదులో తీసుకోవాలి?**
చలికాలంలో జ్వరం వచ్చినప్పుడు తగ్గడానికి సుమారుగా 40-50 మిల్లీ లీటర్ల పరిమాణంలో మూడు పూటాల తీసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఇంకా జ్వరం రాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా వాడుకోవచ్చని అంటున్నారు. ఇలాంటి వారు ఉదయం, సాయంత్రం 30 మిల్లీ లీటర్ల పరిమాణంలో తీసుకోవాలని వివరించారు.

**ఈ కషాయం చేసుకుని తాగితే కలిగే ప్రమోజనాలు..**
చలికాలంలో వచ్చే కఫాన్ని తగ్గించడంలో శొంఠి ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఇంకా జీర్ణశక్తిని మెరుగుపరిచి అజీర్తి సమస్యను తగ్గిస్తుందట. ముఖ్యంగా ఇన్‌ఫెక్షన్లు తగ్గడానికి, శరీరంలోని మలినాలు బయటకు వెళ్లడానికి మిరియాలు ఉపయోగపడుతుందన్నారు. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వైరల్ ఇన్ ఫెక్షన్లు, వైరస్‌లను తగ్గించడానికి పసుపు బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఆయుర్వేద ఔషధాల తయారీలో తులసి మొక్కను అనేక రకాలుగా వాడుతుంటారు. వైరల్ ఇన్‌ఫెక్షన్ , జ్వరాలు తగ్గడానికి తులసి చాలా సహాయపడుతుందని అంటున్నారు. జరాన్ని తగ్గించడంలో ధనియాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. జ్వరం వచ్చినప్పుడు ధనియాల కషాయం చేసుకుని తాగితే సరిపోతుందని అంటున్నారు.

## గీజర్‌లతో జాగ్రత్త.. ఈ టిప్స్ పాటించండి.. లేదంటే ప్రాణాలకే ప్రమాదం!



చలికాలం ప్రారంభమైంది. రోజు రోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. చలి కారణంగా.. చేతులు, ముఖం కడుక్కోవడానికి, స్నానానికి గీజర్లు వాడుతున్నారు. అదే సమయంలో ఎలక్ట్రిక్ గీజర్లతో పాటు ఎల్‌పీజీ గీజర్ల వాడకం కూడా పెరిగిపోయింది.ఇలాంటి పరిస్థితుల్లో గీజర్ల వల్ల ప్రమాదాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. స్నానం చేస్తూ స్పృహతప్పి పడిపోవడంతో పాటు పలు ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి. గ్రీజర్‌లు వాడేవాళ్లు ఈ జాగ్రత్తలు తప్పకుండా పాటించండి..**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**బాత్‌రూమ్‌లో గీజర్ ఉపయోగిస్తున్న వారు తప్పకుండా వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా గ్యాస్ గీజర్‌లను వాడేవారి బాత్‌రూమ్‌లో వెంటిలేషన్ కాస్త పెద్దగా ఉండాలి. ఎందుకంటే.. గీజర్ నుంచి ఏవైనా విషపూరిత గ్యాస్‌లు లీకైతే.. త్వరగా బయటకు వెళ్లిపోతాయి. గ్యాస్ గీజర్‌ను వెంటిలేషన్ లేని బాత్రూమ్‌లో ఇన్‌స్టాల్ చేయవద్దు. అలాగే గ్యాస్ గీజర్‌లను వాడేవారు ఎగ్జాస్ట్ ఫ్యాన్ తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలి. గీజర్ ఆన్‌లో ఉన్నప్పుడు ఫ్యాన్ కూడా ఆన్‌లోనే ఉండాలి. దీనివల్ల విడుదలైన వాయువులు బయటకు వెళ్లిపోతాయి.కొంతమంది గీజర్‌లను ఆఫ్ చేయడం మర్చిపోతుంటారు. కానీ, ఇలా అస్సలు చేయకూడదు. గీజర్ వాడిన తర్వాత బంద్ చేయాలి.అలాగే గీజర్‌లను పిల్లలకు అందకుండా.. కాస్త ఎత్తులో అమర్చుకోవడం మంచిది.**సర్వీసింగ్ తప్పనిసరి..**గీజర్ కు టెక్నీషియన్‌తో సర్వీసింగ్ చేయించండి. బాత్‌రూమ్‌లో స్నానం చేస్తున్నప్పుడు ఊపిరి పీల్చడానికి ఏమాత్రం అసౌకర్యంగా ఉన్నా కూడా.. వెంటనే బయటకు వచ్చేయండి. గీజర్ నుంచి వాటర్ లీకవుతున్నాయా ? లేదా ? అని తరచూ చెక్ చేస్తుండాలి. అలాగే ఏదైనా గ్యాస్ లీకవుతున్నట్లుగా అనిపిస్తే.. వెంటనే బాత్‌రూమ్‌లో నుంచి బయటకు రావాలి. ఆ తర్వాత మంచి టెక్నీషియన్‌తో రిపేర్ చేయించాలి. కొత్తగా గ్యాస్ గీజర్‌లను కొనుగోలు చేసేవారు మంచి రేటింగ్ ఉన్నవాటిని ఎంపిక చేసుకోండి. ఈ జాగ్రత్తలు పాటించడం వల్ల చాలా వరకు గ్యాస్ గీజర్ ద్వారా జరిగే ప్రమాదాలను నివారించవచ్చు.

## ఆదాయపు పన్నుపై సోషల్ మీడియాలో హాట్ డిబేట్.. భారీగా పేలుతున్న మాటల తూటాలు




సోషల్ మీడియాని ఎంటర్‌టైన్‌మెంట్‌లా చూసేవారు కొందరున్నారు. అయితే మరికొందరు తమకు జరిగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి ఓ ఆయుధంగా వాడుతున్నారు.సామాజిక సమస్యలపై ఇతరులకు అవగాహన పెంచడంలో, నలుగురికీ జ్ఞానం పంచడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. యాప్‌లో సమస్యను లేవనెత్తితే రోజుల తరబడి స్పందించని కొన్ని సంస్థలు.. సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో వెంటనే సమాధానం ఇస్తున్నాయంటే దాని పవర్ ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.నవీన్ కొప్పరం అనే సోషల్ మీడియా వినియోగదారుడు సగటు భారతీయుడు ఎదుర్కొంటున్న సమస్యపై X వేదికగా ఓ పోస్ట్ చేశారు. అదికాస్తా ఇప్పుడు నెట్టింట వైరల్‌గా అవుతోంది. తన ఇంటి దగ్గరల్లో ఉండే ఓ దోశ విక్రయదారుడు రోజుకు 20 వేల కంటే ఎక్కువ సంపాదిస్తున్నాడని తెలిపారు. అంటే నెలకు దాదాపు 6 లక్షలు తన ఆదాయం అని వెల్లడించారు. అందులో నుంచి అతనికయ్యే ఖర్చులు తీసివేసిన తర్వాత కూడా నెలకు సుమారు 3 నుంచి 3.5 లక్షలు ఆర్జిస్తున్నాడన్నారు.'ఆ రేంజ్‌లో సంపాదిస్తున్నప్పటికీ ఒక్క రూపాయి కూడా ఆదాయపు పన్ను చెల్లించడు' అని చెప్పి ఒక్కసారిగా అందరినీ ఆలోచించచేశారు. ఇది దేశంలోని ఆదాయపు పన్ను నిబంధనల గురించి తీవ్ర చర్చకు దారితీసింది. దీంతో విక్రేతలు మరియు వేతన జీవుల ప్రయోజనాల గురించి పెద్ద డిబేట్ జరుగుతోంది. నెలకు 60 వేలు సంపాదించే ప్రైవేట్ సంస్థ ఉద్యోగి 10 శాతం ట్యాక్స్ పే చేయడం, నెలకు 3 లక్షలు ఆర్జించినా దోశ విక్రేత ఏమాత్రం పన్ను చెల్లించకపోవడం పట్ల దుమారం చెలరేగింది.ఈ క్రమంలో మరో వినియోగదారుడు ఇంకో విషయాన్ని లేవనెత్తడం జరుగుతున్న డిబేట్‌కి మరింత ఆజ్యం పోసింది. 'దోశ విక్రేతను పక్కన పెడితే డాక్టర్లు, లాయర్లు మరియు గ్యారేజీల సంగతి ఏమిటి? వారిలో చాలామంది విదేశాలకు సైతం వెకేషన్స్‌కు వెళతారు, భారీ ఇళ్లను నిర్మించుకుంటారు మరియు ఏటా కొత్త వాహనాన్ని కొనుగోలు చేస్తారు. అయినప్పటికీ పన్నులు చెల్లించరు. ఎలా మరియు ఎందుకు?' అని ప్రశ్నించడంతో పలువురు తమదైన శైలిలో కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు.

# జుట్టు రాలడం, చుండ్రు ఇబ్బంది పెడుతుందా.. లవంగం నీటిని ట్రై చేయండి.. తక్షణ ఉపశమనం లభిస్తుంది

జాగ్రత్తలు తీసుకోకపోవడం, పెరిగిన కాలుష్యం, తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మన ఆరోగ్యం, చర్మం, జుట్టు ఈ మూడింటికి హాని కలుగుతుంది.జుట్టు ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమవుతుంది. దాని కారణంగా అవి రాలడం ప్రారంభిస్తాయి. జుట్టు రాలడానికి చుండ్రు కూడా కారణం కావచ్చు,అయితే ఈ సమస్యలను సకాలంలో వదిలించుకోవాలి. జుట్టు సంరక్షణలో ఖరీదైన ఉత్పత్తులతో పాటు, ఇంటి నివారణలు కూడా ప్రయత్నించవచ్చు. వాటిలో ఒకటి లవంగం నీరు. లవంగం ఒక ఆయుర్వేద మూలిక, ఇది పోషకాల నిధి కూడా. విశేషమేమిటంటే ఒక్క లవంగం మన జుట్టు సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ఆహారపు రుచిని పెంచే లవంగాలు జుట్టుకు దివ్యౌషధంగా ఎలా పనిచేస్తాయో తెలుసుకుందాం. లవంగం నీటిని ఎలా తయారు చేయవచ్చో.. జుట్టుకు ఎలా ఉపయోగించవచ్చో తెలుసుకుందాం.

**లవంగం నీరు అంటే ఏమిటి?**
ఈ నీటిని సిద్ధం చేయడానికి మీరు అర టీస్పూన్ లవంగాలను ఉడకబెట్టాలి. ఇలా చేయడం ద్వారా హెయిర్ కేర్ థెరపీ వంటి పని చేసే నీటిలో బయోయాక్టివ్ సమ్మేళనాలు జోడించబడతాయి. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసే యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంది.



**లవంగం నీరు ఎలా పని చేస్తుంది?**
వయస్సు, స్కాల్ప్ ఇన్ఫెక్షన్, సరైన పోషకాహారం లేకపోవడం జుట్టు పెరుగుదలను నియంత్రిస్తుంది. సరళంగా చెప్పాలంటే జుట్టుకు మంచి పోషణ అవసరం. లవంగం నీటిలో పోషకాహారం, బలం రెండింటినీ అందించే యూజీనాల్ ఉంటుంది. అంతే కాదు ఈ నేచురల్ వాటర్ మన శిరోజాలను చుండ్రు నుండి కూడా కాపాడుతుంది. అసలైన, జుట్టు రాలడం కూడా ఫంగల్ ఇన్ఫెక్షన్ కారణంగా ప్రారంభమవుతుంది. మీరు దానిని లవంగం నీటితో చికిత్స చేయవచ్చు. నెత్తిమీద చుండ్రు లేదా అలెర్జీ సమస్యలు ఉన్నవారికి లవంగం నీరు చికిత్సగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. పేను సమస్య పిల్లల్లో ఎక్కువగా వస్తుందని, వాటిని తొలగించేందుకు లవంగం నీరు కూడా ఉపయోగపడుతుందని అంటున్నారు.

**లవంగం నీరు వల్ల కలిగే ప్రయోజనాలు**
జుట్టు పెరుగుదలలో పెరుగుదల: లవంగం నూనెలో జుట్టు రాలడాన్ని నిరోధించే గుణాలు ఉన్నాయని చాలా అధ్యయనాలు వెల్లడించాయి. అందువల్ల ఇది మన జుట్టు పెరుగుదలను మెరుగుపరచడంలో ప్రభావవంతంగా ఉంటుంది.ఆక్సీకరణ ఒత్తిడి: ఒత్తిడి, కాలుష్యం, ధూమపానం, నిద్ర విధానాలు వంటి సమస్యలు శరీరంలో ఫ్రీ రాడికల్స్ ఉత్పత్తిని పెంచుతాయి. మనం ఆక్సీకరణ ఒత్తిడిని పొందడం ప్రారంభిస్తాము. లవంగాలలో పాలీఫెనాల్స్, ఇతర యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జుట్టు రాలడానికి సంబంధించిన ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి.చుండ్రును తొలగిస్తుంది: లవంగాలలో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి చుండ్రు నుండి శిరోజాలను కాపాడతాయి. షాంపూ చేయడానికి ముందు లవంగం నీటిని జుట్టు, తలపై స్ప్రే చేయండి. మీరు కొన్ని రోజుల్లో తేడాను చూడటం ప్రారంభిస్తారు.పేను చికిత్స: భారతదేశంలో, సంవత్సరాలుగా వెంట్రుకలుగా మారిన పేనులకు లవంగాలు వంటి వాటితో చికిత్స చేస్తున్నారు. జుట్టులోని పేనును తొలగించి, మునుపటిలా హెల్తీగా మార్చే అంశాలు ఇందులో ఉన్నాయి. జుట్టు సంరక్షణలో లవంగం నీటిని ఉపయోగించడం ఉత్తమ ఎంపిక.

## డయాబెటిస్ ఉన్నవారు తీసుకోకూడని పండ్లు ఇవే.. తింటే ఎంత డెంజరో తెలుసా?

డయాబెటిస్ ఉన్నవారు తమ ఆహార నియమాలు పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. తినే ఆహారంతో పాటు పండ్లలో ఉన్న సహజ చక్కెర (ఫ్రక్టోస్) కారణంగా సమస్యను మరింత పెంచే అవకాశం ఉంది.
కొన్ని పండ్లను పరిమితంగా తినడం లేదా పూర్తిగా నివారించడం అవసరం. ఎందుకంటే కొన్ని పండ్లలో చక్కెర అధికంగా ఉండి, రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే అవకాశం ఉంటుంది.అయితే, అన్ని పండ్లు డయాబెటిస్ ఉన్నవారికి హానికరం కాదు.ఇక్కడ డయాబెటిస్ ఉన్నవారు తినకూడని లేదా పరిమితంగా తీసుకోవాల్సిన కొన్ని పండ్లను వివరంగా తెలుసుకుందాం..

**1.సపోటాపండ్లు** సపోటాపండ్లలో సహజ చక్కెర శాతం అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచే అవకాశముంది. గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉండే ఈ పండ్లను డయాబెటిక్ రోగులు దూరంగా ఉంచటం మంచిది.

**2.అరటి :** పక్వమైన అరటి పండ్లు చక్కెరతో నిండిపోతాయి. ఒక చిన్న అరటి పండు తినడంలోనే 14-15 గ్రాముల చక్కెర ఉంటుంది. దీన్ని తగ్గింపు లేకుండా తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.




**3.ద్రాక్ష :** ద్రాక్షలు సహజంగా చక్కెరతో నిండిపోతాయి. 10-15 ద్రాక్ష పండ్లలోనే 20-25 గ్రాముల చక్కెర ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెరను త్వరగా పెంచుతుంది. కాబట్టి, ద్రాక్షను పూర్తిగా నివారించటం లేదా పరిమితంగా తీసుకోవడం ఉత్తమం.

**4.మామిడిపండ్లు :** మామిడిపండ్లను "ఫ్రూట్ కింగ్" అని పిలిచినా, ఇవి డయాబెటిస్ ఉన్నవారికి అంత మంచివి కావు. అధిక చక్కెర శాతం కారణంగా, మామిడిపండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను గణనీయంగా పెంచుతాయి.

**5. పైనాపిల్ :** పైనాపిల్ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉన్న పండ్లలో ఒకటి. ఇది త్వరగా జీర్ణమై రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. కాబట్టి, ఇది కూడా డయాబెటిస్ ఉన్నవారు నివారించాలి.

**6.కస్టర్డ్ ఆపిల్ :** కస్టర్డ్ ఆపిల్లో సహజ చక్కెర అధికంగా ఉంటుంది. ఈ పండు డయాబెటిస్ రోగులకు అనువైనది కాదు, ముఖ్యంగా అధిక రక్త చక్కెర స్థాయిలు ఉన్నవారికి.

**డయాబెటిస్ ఉన్నవారు తీసుకోవచ్చు పండ్లు.**

డయాబెటిస్ ఉన్నవారు తమ ఆహారంలో పండ్లను జాగ్రత్తగా ఎంచుకుంటే, రక్త చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కనుక గ్లైసెమిక్ ఇండెక్స్ (GI) ఆధారంగా పండ్లను ఎంచుకోండి. GI తక్కువగా ఉండే పండ్లైన జామ, కివి , నారింజ, ఆపిల్, బెర్రీలు తినడం మంచిది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిండంలో సహాయపడుతాయి. పండ్లను మితంగా తీసుకోవడం అవసరం. ప్రతిరోజూ కొద్దిగా, నిర్దిష్ట మోతాదులో మాత్రమే పండ్లను తినండి. డాక్టర్ లేదా డైటీషియన్ సలహా మేరకు పండ్లను ఎంచుకోండి.

## వారానికి ఎంత బీరు తాగితే ఆరోగ్యానికి సురక్షితం?

బీరు, ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన పానీయం. కేవలం రుచి కోసం మాత్రమే కాకుండా, సరదాగాను, విశ్రాంతి కోసం కూడా చాలా మంది బీరును ఇష్టపడతారు. దీనిని తాగడం సరదాగా అనిపించినప్పటికీ, దీన్ని మితంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.మితమైంది అంటే ఎంత అనే విషయం వ్యక్తిగత ఆరోగ్యం,జీవనశైలి,వ్యతిరేక పరిమాణాలను బట్టి మారుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇతర ఆరోగ్య నిపుణుల ప్రకారం, మితమైన మద్యం సేవించడం ప్రతి రోజుకి లేదా వారానికి నిర్దిష్ట పరిమితిలో మాత్రమే చేయాలి.

**వారానికి ఎంత బీరు తాగొచ్చు?**
ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలు: ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం, మహిళలు సుమారు 5శాతం ఆల్కహాల్‌తో రోజుకు 330 మిల్లీలీటర్ల బీర్ తాగాలని చెబుతోంది. అదే పురుషులు అయితే, 660 మిల్లీ లీటర్ల వరకు తాగొచ్చని అంటుంది. మహిళలు వారానికి 7-14 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది. ఒక యూనిట్ అంటే సుమారుగా ఒక గ్లాస్ వైన్ లేదా ఒక బీర్ క్యాన్. పురుషులైతే వారానికి 14-21 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది.



**బీర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు:**
గుండె ఆరోగ్యం: తక్కువ మోతాదులో బీర్ తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు వివరించారు. బీర్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. శరీరానికి కావాల్సిన ఫైబర్ కంటెంట్ బీర్లో 20శాతం ఉంటుంది. బీర్‌లో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగాఉండి, కిడ్నీలో రాళ్లు కరిగించడానికిసహాయపడతాయి.


**బీర్ తాగడం వల్ల కలిగే అనర్థాలు:**
బరువు పెరుగుదల: బీర్ అధికంగా తాగితే బరువు త్వరగా పెరిగిపోతారు. దీనివల్ల ఊబకాయం బారిన పడతారు. రాత్రి సమయాల్లో నిద్ర పట్టదు. ఉదయానికి హ్యాంగోవర్ గా ఉంటుంది. రోజూ బీరు తాగటం వల్ల దీర్ఘకాలంలో నిద్రలేమి సమస్యతోపాటు కిడ్నీ, లివర్ డ్యామేజ్ అవుతుంది. బ్లడ్ ప్రెజర్ పెరుగుతుంది. రోజూ బీరు తాగడం వల్ల కిడ్నీలపై ఎఫెక్ట్ పడుతుంది. ఈ కారణంగా కిడ్నీ స్టోన్ లేదా కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉంటుంది.బీర్ తాగడం వల్ల కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ, ఎక్కువ మోతాదులో తాగడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. బీరు తాగే విషయంలో ముఖ్యంగా వయస్సు, బరువు: వయస్సు, బరువు, ఆరోగ్య స్థితి, జెండర్ ఇవన్నీ బీర్ తాగే లిమిట్‌ని నిర్ణయిస్తాయి. కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవారు బీర్ తాగడం మానుకోవాలి. కొన్ని ఔషధాలతో బీర్ తాగడం వల్ల దుష్ప్రభావాలు వచ్చే అవకాశం ఉంది. కనుక, బీర్ తాగే ముందు మీ వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.

## గేమ్ ఛేంజర్‌లో రామ్‌చరణ్ నట విశ్వరూపం



రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ తెరకెక్కించిన చిత్రం 'గేమ్ ఛేంజర్'. కియారా అద్వాణీ కథానాయిక. దిల్‌రాజు నిర్మించారు. ఈ చిత్రం జనవరి 10న రానుంది. ఈ నేపథ్యంలో ఆదివారం విజయవాడలో అభిమానులు ఏర్పాటు చేసిన 256 అడుగుల రామ్ చరణ్ భారీ కటౌట్‌ను నిర్మాత దిల్‌రాజు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సినిమాలో రామ్‌చరణ్ నట విశ్వరూపాన్ని చూస్తారు. జనవరి 4 లేదా 5 తేదీల్లో ఏపీలో సినిమాకు సంబంధించిన భారీ కార్యక్రమాన్ని నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నాం. దీనికి సంబంధించి త్వరలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి చర్చిస్తాం. చిరంజీవి ఈ సినిమా చూసి సంక్రాంతికి భారీ హిట్ ఖాయమని, అభిమానులకు ఈ విషయాన్ని చెప్పమని ఫోన్ చేసి మరీ చెప్పారు. సినిమాలకు పుట్టినిల్లయిన విజయవాడలో భారీ కటౌట్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. జనవరి 1న ట్రైలర్‌ను విడుదల చేస్తామ"ని చెప్పారు. రామ్ చరణ్ భారీ కటౌట్‌కు 'ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు'లో చోటు లభించింది. దీనికి సంబంధించిన ధ్రువపత్రాన్ని ఆ సంస్థ విజయవాడ కోఆర్డినేటర్ పెద్దేశ్వర్.. దిల్‌రాజు, రామ్‌చరణ్ యువశక్తి ప్రతినిధులు, మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులకు అందించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ ద్వారా భారీ కటౌట్‌పై పూల వర్షాన్ని కురిపించారు. అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## ఆయన్ను ఇబ్బంది పెట్టకండ్రా.. పవన్ ఫ్యాన్స్‌కి ఓజీ మేకర్స్ సూచన



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రీసెంట్‌గా తన అభిమానుల మీద అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లోని కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబుని శనివారం పవన్ కళ్యాణ్ పరామర్శించిన విషయం తెలిసిందే. అనంతరం మీడియాతో మాట్లాడుతుండగా..సీఎం అని పిలవడం మొదలుపెట్టారు. దీంతో అసహనానికి గురైన పవన్ కళ్యాన్.. అభిమానులను ఉద్దేశించి.. మీకు ఎక్కడ ఏం స్లోగన్ ఇవ్వాలో కూడా తెలియకపోతే ఎలా అయ్యా..
పక్కకి వెళ్లండి అంటూ అసహ్యించుకున్నాడు. దీంతో ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఈ విషయంపై తాజాగా ఓజీ టీం స్పందిస్తూ.. అభిమానులు ఓజీ అని పవన్‌ని పిలవద్దంటూ రిక్వెస్ట్ చేసింది. ఓజీ సినిమాపై మీరు చూపిస్తున్న అభిమానం, ప్రేమ మా అదృష్టంగా భావిస్తున్నాము. ఓజీ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి నిరంతరం పని చేస్తున్నాం. కానీ మీరు పవన్ కళ్యాణ్ గారు పొలిటికల్ సభలకు వెళ్లినప్పుడు, సమయం, సందర్భం చూడకుండా ఓజీ.. ఓజీ అని అరవడం, వారిని ఇబ్బంది పెట్టడం సరైంది కాదు. వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎంత కష్టపడుతున్నారో మనందరికీ తెలుసు. ఆ స్థానాన్ని, స్థాయిని గౌరవించడం మన కనీస బాధ్యత. అందుకని ఇంకొన్ని రోజులు ఓపికగా ఉందాం. 2025 ఓజీ పండుగ వైభవంగా నిలుస్తుందని మేము గట్టిగా నమ్ముతున్నాం అంటూ డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ రాసుకోచ్చింది.

## అల్లు అర్జున్ క్షేమం కోసం చిరంజీవి భార్య సురేఖ షాకింగ్ నిర్ణయం




మెగా మరియు అల్లు ఫ్యామిలీ మధ్య విభేదాల గురించి చాలా వార్తలు వచ్చాయి. కానీ సంక్షోభం మరియు కఠినమైన సమయాలలో, ఇద్దరూ ఐక్యంగా ఉన్నారు మరియు చిరంజీవి, అతని భార్య సురేఖ, నాగ బాబు అల్లు అర్జున్ ఇంటికి వెళ్లి పరీక్షా సమయాల్లో కుటుంబ సభ్యులకు మద్దతు ఇచ్చినప్పుడు ఇది కనిపిస్తుంది. విడుదలైన తర్వాత అల్లు అర్జున్ కూడా తన భార్య స్నేహా రెడ్డి మరియు పిల్లలు అర్హా మరియు అయాన్‌లతో కలిసి చిరంజీవి మరియు నాగ బాబు వద్దకు వెళ్ళాడు. ఇప్పుడు చిరంజీవి భార్య సురేఖ తన మేనల్లుడి క్షేమం కోసం షాకింగ్ నిర్ణయం తీసుకుందని వార్తలు వస్తున్నాయి. అల్లు అర్జున్ సురేఖ మేనల్లుడు అయినప్పటికీ ఆమె తన కొడుకు రామ్ చరణ్ కంటే ఎక్కువగా ట్రీట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆమె ఎప్పుడూ అల్లు అర్జున్‌కి సపోర్ట్‌గా ఉంటుంది మరియు అల్లు అర్జున్ ఇబ్బందుల్లో పడినప్పుడు బాధపడుతుంది. ఇప్పుడు, అల్లు అర్జున్ క్లిష్ట పరిస్థితి నుండి బయటపడే వరకు భగవంతుడిని ప్రార్థించాలని మరియు వెయ్యి మందికి ఆహారం ఇవ్వాలని సురేఖ నిర్ణయించుకుంది అని సమాచారం. అల్లు అర్జున్ పేరు మీద ఆమె పలు దేవాలయాల్లో పూజలు చేస్తోంది. పోలీసులు కఠినంగా వ్యవహరిస్తూ, అల్లు అర్జున్ బెయిల్‌ను రద్దు చేసి అతన్ని మరోసారి అరెస్టు చేయాలని కోర్టును ఆశ్రయించడంతో సురేఖ తన మేనల్లుడుపై దయ చూపాలని మరియు కేసు నుండి క్షేమంగా బయటపడేలా చేయమని దేవుడిని ప్రార్థిస్తూనాట్లు వార్తలు వస్తున్నాయి.



## రష్మిక కామెంట్స్ వైరల్ !

రష్మిక( అల్లు అర్జున్ హీరో హీరోయిన్లుగా సుకుమార్ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం పుష్ప 2 .ఈ సినిమా డిసెంబర్ 5వ తేదీ ప్రేక్షకుల ముందుకు వచ్చి ఎంతో అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుంది ఇప్పటివరకు ఈ సినిమా సుమారు 1700 కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టింది. ఇక ఈ సినిమా మంచి సక్సెస్ అందుకొని అల్లు అర్జున్ సరికొత్త రికార్డులను అందుకుంటున్నారు. అదేవిధంగా మరోవైపు ఈయన వివాదంలో చిక్కుకొని జైలుకు కూడా వెళ్లి వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ సినిమాలో రష్మిక శ్రీవల్లి పాత్రలో ఎంతో అద్భుతంగా నటించారు. రష్మిక శ్రీవల్లి పాత్రలో ఎంతో అద్భుతంగా నటించారు ఈ పాత్ర ఆమె కెరియర్ లో ఎప్పటికీ గుర్తుండి పోయే పాత్ర అని చెప్పాలి. ఇక ఈ సినిమాలో భర్త మీద అమితమైన ప్రేమను చూపించే ఓ భార్య పాత్రలో రష్మిక అద్భుతంగా నటించారు. ఇక ఈ సినిమా విడుదలకు ముందు పెద్ద ఎత్తున ప్రమోషన్లలో పాల్గొన్న రష్మిక ఈ సినిమా గురించి ఎన్నో ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో కొన్నిసార్లు తాను భయాందోళనలకు గురి అయినట్లు రష్మిక ఇది వరకు వెల్లడించారు. ముఖ్యంగా పీలింగ్స్ సాంగ్ షూటింగ్ సమయంలో బన్నీ సార్ నన్ను అలా ఎత్తుకొని డాన్స్ చేసేటప్పుడు చాలా భయపడ్డాను నాకు చిన్నప్పటి నుంచి ఎవరైనా పైకి ఎత్తితే ఎక్కడి కింద పడేస్తారో అనే భయం నాలో ఉండేది ఆ భయం కారణంగానే కాస్త అభద్రత భావానికి గురి అయ్యానని తెలిపారు. అదేవిధంగా ఈ పాట షూటింగ్ సమయంలో నా గాజు పగిలి బన్నీ సర్ చేతికి గాయమైందని ఆ గాయం కారణంగా ఆయనకు రక్తస్రావం జరుగుతున్నప్పటికీ షూటింగ్ పైనే ఫోకస్ చేశారని తెలిపారు. ఇలా నా కారణంగా అల్లు అర్జున్ సర్ బాధపడ్డారు అంటూ తాజాగా రష్మిక చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

## తమిళనాడులో 'ముఫాసా ది లయన్ కింగ్' జోరు



వెట్రిమారన్ దర్శకత్వం వహించిన విడుతలై 2 ఇటీవలే తెరపైకి వచ్చింది. ఈ సీక్వెల్ లో విజయ్ సేతుపతి, మంజు వారియర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మొదటి భాగం విమర్శనాత్మకంగా మరియు వాణిజ్యపరంగా విజయం సాధించింది. అందుకే, రెండో విడత ఘనంగా రన్ అవుతుందని అందరూ భావించారు. విడుతలై 2తో పాటు హాలీవుడ్ బిగ్గీ ముఫాసా: ది లయన్ కింగ్ కూడా ఒకేసారి విడుదలైంది. తమిళనాడులో విడుతలై 2 మరియు ముఫాసా రెండూ మొదటి వారాంతంలో మంచి విజయాన్ని సాధించాయి. ఇది ఊహించినదే, కానీ ఇప్పుడు వారం రోజులలో ముఫాసా ముందంజ వేయడంతో ఈ భూభాగంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ముఫాస సాలిడ్ హెూల్డ్‌ను ప్రదర్శిస్తుండగా వెట్రిమారన్ చిత్రం బాగా నెమ్మదించింది. ట్రెండ్ ప్రకారం ముఫాసా తమిళనాట వసూళ్లు దాని రన్ ముగిసే సమయానికి విడుతలై 2తో సమానంగా ఉండవచ్చు అని భవిస్తున్నారు. ఇప్పటివరకు హాలీవుడ్ బిగ్గీ దాదాపు తమిళనాడులో 25 కోట్ల గ్రాస్, విడుతలై 2 దాదాపు 35 కోట్లు వాసులు చేసాయి. తమిళనాడుతో పాటు, విడుతలై 2 అన్ని చోట్ల క్రాష్ అయ్యింది మరియు సినిమా ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయింది.

## జూనియర్ ఎన్టీఆర్‌పై అసూయపడే సన్నివేశాన్ని వెల్లడించిన రామ్ చరణ్



టాలీవుడ్ స్టార్‌లు రామ్ చరణ్ మరియు జూనియర్ ఎన్టీఆర్ ఆఫ్-స్క్రీన్‌లో గొప్ప బంధాన్ని పంచుకున్నారు మరియు రాజమౌళి యొక్క ఇతిహాసం కి జీవం పోయడంలో వారి స్నేహం కీలక పాత్ర పోషించింది. ఈ చిత్రం ఆస్కార్ గెలుచుకున్న మొదటి తెలుగు చిత్రంగా నిలిచింది. ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ బిహైండ్ అండ్ బియాండ్ ఈ సినిమా మాస్టర్‌పీస్ మేకింగ్ గురించి లోతైన రూపాన్ని అందిస్తుంది. డాక్యుమెంటరీలో అల్లూరి సీతారామ రాజుగా నటించిన రామ్ చరణ్, తారక్ అని పిలువబడే తన సహనటుడు మరియు స్నేహితుడు జూనియర్ ఎన్టీఆర్ పట్ల ఒక క్షణం అసూయను తెరిచాడు. కొమరం భీముడో పాటలో తారక్ తన కళ్లతో శక్తివంతమైన మరియు లోతైన భావోద్వేగ ప్రదర్శనను అందించిన సమయంలో తనకు ఈర్ష్యగా అనిపించిందని చరణ్ ఒప్పుకున్నాడు. దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి డాక్యుమెంటరీలో తారక్ యొక్క ఎంట్రీ మరియు ఇతర సన్నివేశాలను కూడా ప్రశంసించారు. అటువంటి మనోహరమైన అంతర్దృష్టులతో నిండిన ఈ డాక్యుమెంటరీ చరిత్ర సృష్టించిన చిత్రాన్ని రూపొందించడానికి రాజమౌళి తారక రామారావు మరియు రామ్ చరణ్ ఎలా కలిసి వచ్చారో తెలుస్తుంది. ఈ సినిమాలో అలియా భట్, అజయ్ దేవగన్, సముద్రఖని, ఒలివియా మోరిస్ మరియు ఇతరులు కూడా ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ బిగ్గీకి ఎంఎం కీరవాణి సంగీతం అందించారు.

## ప్రొ కబడ్డీ సీజన్-11.. విజేతగా హరియాణా స్టీలర్స్



పుణె: ప్రొ కబడ్డీ సీజన్-11లో హరియాణా స్టీలర్స్ విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో 32-23 తేడాతో పట్నా పైరేట్స్‌ను ఓడించి తొలిసారి ఛాంపియన్‌గా అవతరించింది. ఆ జట్టులో శివమ్ (9), మహ్మద్ రెజా (7), వినయ్ (6) అదరగొట్టారు. ఈ టైటిల్ పోరులో తొలుత ఇరుజట్లు హెూరాహెూరీగా తలపడ్డాయి. ఒక దశలో స్కోరు 8-8తో సమంగా ఉండగా తర్వాత పట్నా గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. విరామ సమయానికి 15-12తో స్వల్ప ఆధిక్యంలో నిలిచిన హరియాణా..బ్రేక్ తర్వాత జోరు మరింత పెంచింది. వరుసగా పాయింట్లు సాధించి ఆధిక్యాన్ని మరింత పెంచుకుని అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. గత సీజన్‌లో రన్నరప్‌తో సరిపెట్టుకున్న హరియాణా.. ఈ సీజన్‌లో విజేతగా నిలవడం విశేషం.

## డబ్ల్యూటీసీ ఫైనల్.. సఫారీలతో తలపడేది ఎవరు?



దక్షిణాఫ్రికా వరుస టెస్టు విజయాలతో దూసుకుపోతోంది. సొంతగడ్డపై పాకిస్థాన్‌తో ఉత్కంఠభరితంగా సాగిన తొలి టెస్టులో రెండు వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. ఈ గెలుపుతో సఫారీలు వచ్చే జూన్‌లో లార్డ్స్‌లో జరగనున్న డబ్ల్యూటీసీ ఫైనల్ తొలి బెర్త్‌ను ఖరారు చేసుకుంది. దీంతో ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడే మరో జట్టు ఏది? అని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. పాయింట్ల పట్టికలో రెండు, మూడు స్థానాల్లో ఉన్న ఆస్ట్రేలియా (58.89) భారత్ (55.88) మాత్రమే మరో బెర్తును ఖరారు చేసుకోవడానికి ఎక్కువ అవకాశాలున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్‌ను టీమ్‌ఇండియా 2-1తో కైవసం చేసుకుంటే ఫైనల్‌కు వెళుతుంది. కానీ, అలా జరగాలంటే శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో ఆస్ట్రేలియా ఒక మ్యాచ్‌లో మాత్రమే గెలవాలి. ఒకవేళ బీజీటీ సిరీస్ 2-2తో డ్రా అయినా భారత్‌కు అవకాశం ఉంటుంది. అప్పుడు శ్రీలంకతో సిరీస్‌లో ఆసీస్ ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించకూడదు. బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ 1-1తో ముగిసినా భారత్ కు ఛాన్స్ ఉంది. అలా జరగాలంటే ఆసీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌ను శ్రీలంక 1-0తో గెలవాలి. ఈ సమీకరణాలతో సంబంధం లేకుండా టీమ్‌ఇండియా నేరుగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే.. ఆసీస్‌తో ప్రస్తుతం జరుగుతున్న నాలుగో టెస్టుతోపాటు, సిడ్నీలో జరిగే చివరి మ్యాచ్‌లో తప్పక గెలవాల్సి ఉంటుంది.

## ఉత్కంఠ పోరులో సఫారీలదే గెలుపు.. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు దక్షిణాఫ్రికా



పాకిస్థాన్‌తో ఉత్కంఠభరితంగా జరిగిన తొలి టెస్టులో దక్షిణాఫ్రికా రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో సఫారీలు తొలిసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించారు. 148 పరుగుల లక్ష్యఛేదనలో ఓవర్ నైట్ స్కోరు 27/3తో నాలుగో రోజు (ఆదివారం) ఆటను ప్రారంభించిన దక్షిణాఫ్రికా.. మార్‌క్రమ్ (37బీ 63 బంతుల్లో), తెంబా బావుమా (40బీ 78 బంతుల్లో) రాణించడంతో సునాయసంగా విజయం సాధించేలా కనిపించింది. ఒక దశలో 93/4 స్కోరుతో మెరుగైన స్థితిలో ఉన్న సఫారీల జట్టు.. కాసేపటికే 12 బంతుల వ్యవధిలో నాలుగు వికెట్లు కోల్పోయింది. దీంతో మ్యాచ్ ఉత్కంఠభరితంగా మారింది. ఈ క్రమంలో టెయిలెండర్ కగిసో రబాడ (31లిబీ 26 బంతుల్లో 5 ఫోర్లు)నికార్సైన బ్యాటర్‌లా మారిపోయి జట్టుకు మరుపురాని విజయాన్ని అందించాడు. మార్కో యాన్సెన్ (16బీ 24 బంతుల్లో 3 ఫోర్లు) అతడికి సహకరిస్తూ విన్నింగ్ షాట్ కొట్టాడు. రెండో ఇన్నింగ్స్‌లో పాక్ పేసర్ మహ్మద్ అబ్బాస్ (6/54) సత్తాచాటాడు. ఈ మ్యాచ్‌లో విజయం తర్వాత ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా (66.67 శాతం) అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా (58.89) భారత్ (55.88) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. న్యూజిలాండ్ (48.21), శ్రీలంక (45.45) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి.

## మెల్‌బోర్న్ టెస్టు.. భారత్ గెలిస్తే 96 ఏళ్ల రికార్డు కనుమరుగు!



నాలుగో రోజు ఆట ముగిసేసరికి రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 228/9 స్కోరుతో నిలిచింది. దీంతో 333 పరుగుల లీడ్ సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 474 పరుగులు చేయగా.. భారత్ 369 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే. దీంతో బాక్సింగ్ డే టెస్టులో టీమ్‌ఇండియాకు భారీ లక్ష్యమే ఎదురైంది. సోమవారం ఆటకు చివరి రోజు. ఆట కూడా షెడ్యూల్ కంటే అర్ధ గంట ముందే ప్రారంభం కానుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 4.30 గంటలకు మొదలవుతుంది. ఒకవేళ భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే దాదాపు 96 ఏళ్ల నుంచి కొనసాగుతున్న ఓ రికార్డు తుడిచిపెట్టుకుపోనుంది. ఇంతకీ అదేంటంటే?ముగిసిన నాలుగో రోజు.. నిలిచిన ఆ ఇద్దరు.. ఆసీస్ స్కోరు 228/9 మెల్‌బోర్న్ మైదానం వేదికగా జరిగిన టెస్టులో అత్యధిక లక్ష్యాన్ని ఛేదించిన జట్టుగా ఇంగ్లండ్ కొనసాగుతోంది. ఆసీస్‌పై 1928లో 332 పరుగులను ఛేదించి ఇంగ్లండ్ విజయం సాధించింది. ఇప్పుడు భారత్ గెలిస్తే ఆ రికార్డును అధిగమించే అవకాశం ఉంది. టీమ్‌ఇండియా ఇక్కడ ఆడిన గత రెండు టెస్టుల్లోనూ విజయం సాధించడం సానుకూలాంశం. ఇప్పుడు కూడా టాప్ ఆర్డర్ రాణిస్తే లక్ష్య ఛేదన పెద్ద కష్టం కాబోదనేది క్రికెట్ వర్గాల విశ్లేషణభారత్ చివరిసారిగా(2021 సీజన్) మెల్‌బోర్న్‌లో అజింక్య రహానె నాయకత్వంలో ఆసీస్‌తో తలపడింది. ఆ మ్యాచ్‌లో రహానె సెంచరీ సాధించాడు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918